Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 207 విశాఖపట్నం, 30 మే 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## అల్లూరి జిల్లా ఎస్పీ మంచి మనస్సు

### ఏళ్లుగా తీరని ఆదివాసీల నీటి కష్టాలకు చిటికెలో చెక్



అది మావోయిస్టు ప్రా భల్య ప్రాంతం..! అభివృద్ధికి ఆమడదూరంలో ఉంటుంది. ఇక దశాబ్దా లుగా వారిని వేధిస్తోన్న మంచినీటి సమ స్యను ఎస్పీ దృష్టికి తీసు కెళ్లారు. దీంతో ఆదివాసీల నీటి కష్టాలు తీరాయి. అల్లూరి జిల్లా చింతగరు వులో ఆదివాసీలు.. అది మావోయిస్టు ప్రాభల్య ప్రాంతం..! అభివృద్ధికి ఆమడదూరంలో ఉంటుంది. ఇక దశాబ్దాలుగా వారిని వేధిస్తోన్న మంచినీటి సమస్యను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆదివాసీల నీటి కష్టాలు తీరాయి. అల్లూరి జిల్లా చింతగరువులో ఆదివాసీలు తాగునీటి సమస్యతో సతమతమౌతున్నారు. బిందెడు నీటి కోసం కిలోమీటర్ల మీద నడవాల్సిన దయనీయ పరిస్థితి. కిలోమీటర్లు నడిచినా బురద నీరే వారికి గతి. ప్రజలను చైతన్యపరిచే కార్య క్రమంలో భాగంగా గిరిజన గ్రామాలకు వెళ్ళిన పోలీసులు ఏదైనా సమస్య ఉంటే నిర్భయం గా చెప్పాలని ప్రజలకు సూచించారు.

దీంతో ఈ ఏడాది మార్చిలో ఎస్పీ కార్యాలయానికి వెళ్లిన గిరిజనులు నీటి సమస్యపై ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఎస్పీ సమస్యపై స్పందించి.. చింతగరువు గిరిజనులకు తాగునీటి సౌకర్యం కల్పించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అమృత జలధార కార్యక్రమం ద్వారా

(మిగతా 2లో)

## సిద్ధరామయ్య వద్దే ఆర్థికం

### కర్ణాటకలో మంత్రిత్వ శాఖల కేటాయింపు

డీకేకు నీటిపారుదల శాఖ
ఖర్గే కుమారుడికి గ్రామీణాభివృద్ధి





**బెంగళూరు:** కర్ణాటకలో పూర్తి స్థాయి మంత్రి ఏర్పాటు కాంగ్రెస్ తాజాగా మంత్రులకు కేటాయించింది. ఊహాగానాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆర్థిక శాఖను తన వద్దే ఉంచుకున్నారు. ఇక పార్టీ ప్రయోజనాల కోసం

(మిగతా 2లో)

## ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలి

### నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** కాలుష్య నియంత్రణకు నగర ప్రజలంతా సహకరించాలని మేయర్ గొలగాని హరి వెంకట కుమరి, జీవీఎంసీ కమిషనర్ సీఎం

(మిగతా 2లో)

## రేపు నగరానికి చంద్రబాబు రాక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** టిడిపి అధినేత చంద్రబాబు 31న విశాఖ నగరానికి రానున్నారు. ఆరోజు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు కుమారుడు మౌర్య సింహ వివాహం జరగనుంది. వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించేందుకు విశాఖ వస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పోర్టు స్టేడియంలో నిర్వహించే వివాహ కార్యక్రమానికి ఆరోజు సాయంత్రం హాజరై తిరిగి అదే రోజు బయలుదేరి వెళ్తారని తెలిసింది.

## బీఆర్టీఎస్ రోడ్డును పరిశీలించిన కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బిఆర్టిఎస్ రోడ్లో వ్యర్థాలు లేకుండా చూడాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా హనుమంతవాక నుండి సింహాచలం వరకు బిఆర్టిఎస్

(మిగతా 2లో)

## చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలపై వైసీపీ బైక్ ర్యాలీ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** అమరావతిలో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి సెంటు భూమి రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుంటే ప్రతిపక్ష

(మిగతా 2లో)

## కురుక్షేత్ర యుద్ధం 2024

### ఎన్నికల టార్గెట్‌గా రెండు పార్టీలదీ ఒకే నినాదం




ఎన్నికలు ఏవైనా పార్టీలకు కీలకమే. నెగ్గడానికి అనేక ఎత్తుగడలు వేస్తాయి. కానీ.. ఇటీవల కాలంలో ఎలక్షన్స్ అంటే అర్థమే మారిపోయింది. గతానికి ఇప్పటికి పోలికే లేదు. గత నాలుగేళ్లుగా ఆంధ్రప్రదేశ్ లో వివిధ స్థాయిల్లో జరిగిన ఎన్నికలే నిదర్శనం. ఇక పార్టీల మధ్య అసలు సిసలు పోరంటే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలే. ఏపీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. వాటికి ఇంకా సమయం ఉన్నప్పటికీ.. అధికారంలో ఉన్న వైసీపీ.. విపక్ష టీడీపీ తమ అమ్ముల పొదిలోని అస్త్రాలను ఒక్కొక్కటిగా బయటకు తీస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలు ఏపీలో కొత్త చరిత్ర

ఎన్నికలు ఏవైనా పార్టీలకు కీలకమే. నెగ్గడానికి అనేక ఎత్తుగడలు వేస్తాయి. కానీ.. ఇటీవల కాలంలో ఎలక్షన్స్ అంటే అర్థమే మారిపోయింది. గతానికి ఇప్పటికి పోలికే లేదు. గత నాలుగేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో వివిధ స్థాయిల్లో జరిగిన ఎన్నికలే నిదర్శనం.

(మిగతా 2లో)

## నోట్ల మార్పిడి' కేసును కొట్టేసిన ఢిల్లీ హైకోర్ట్

### చట్టబద్ధమైన చర్య మాత్రమే



ఐడీ ప్రూఫ్ లేకుండా రూ.2,000 కరెన్సీ నోట్ల మార్పిడికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీషన్‌ను ఢిలీ హైకోర్టు తిరస్కరించింది. 2 వేల రూపాయల నోట్లు మార్చుకునేందుకు రిక్వెజిషన్ స్లిప్ లేదా ఐడీ ప్రూఫ్.. 2000 Currency Withdrawal ఐడీ ప్రూఫ్ లేకుండా రూ.2,000 కరెన్సీ నోట్ల మార్పిడికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ

(మిగతా 2లో)

## అస్సాంలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన మోదీ



**విజయవాడ, (పీఐబీ):** అసమ్ లో తొలి వందే భారత్ ఎక్స్ ప్రెస్ కు ప్రారంభ సూచక ఆకుపచ్చ జెండా ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా చూపెట్టారు. ఈ వందే భారత్ ఎక్స్ ప్రెస్ గువాహాటీ ని న్యూ జల్ పాయిగుడి తో కలుపుతుంది. మరి ఈ యాత్ర కు అయిదు గంటల ముప్పై నిమిషాలు పడుతుంది. ప్రధాన మంత్రి 182 రూట్ కిలో మీటర్ ల మేర కు నూతనం గా విద్యుదీకరణ జరిగిన సెక్శన్ లను కూడా దేశ ప్రజల కు అంకితం చేశారు. అసమ్ లోని లుమ్ డింగ్ లో నూతనం గా నిర్మాణం జరిగిన డిఇఎమ్ యు/ఎమ్ఇఎమ్ యు షెడ్డు ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభించారు.

సభికులను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, సోమవారం ఈశాన్య ప్రాంతం లో కనెక్టివిటీ పరం గా ఒక ప్రధానమైనటువంటి రోజు ఎలాగంటే మూడు అభివృద్ధి పనులు కలిసికట్టు గా పూర్తి కావడం జరిగింది అన్నారు. వాటి లో ఒకటోది, ఈశాన్య ప్రాంతం తన తొలి వందే భారత్ ఎక్స్ ప్రెస్ ను ఈ రోజు న అందుకొంటోంది. ఈ రైలు పశ్చిమ బంగాల్ ను జోడించేటటువంటి మూడో వందే భారత్ ఎక్స్ ప్రెస్ కూడాను. రెండోది ఏమిటి అంటే అసమ్ లో మరియు మేఘాలయ లో సుమారు 425 కిలో మీటర్ ల మేర రైలు మార్గాల కు విద్యుతీకరణ ను పూర్తి చేయడమైంది. ఇక, మూడోది అసమ్ లోని లుమ్ డింగ్ లో ఒక డిఇఎమ్ యు/ఎమ్ఇఎమ్ యు షెడ్డు ను ప్రారంభించడం జరిగింది అని ప్రధాన మంత్రి వివరించారు. ఈ

(మిగతా 2లో)

## చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా భారీ బైక్ ర్యాలీ



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** నర్సీపట్నం నియోజకవర్గ కేంద్రంలో వైసిపి నాయకులు స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ఇదేమి కర్మ భాగంలో చేసిన విమర్శలకు నిరసనగా ఈ ర్యాలీ నిర్వహించారు పట్టణ శివారు సిపిఎం కాంపౌండ్ నుంచి సీఎంఆర్ వరకు నిర్వహించారు ఈ ర్యాలీలో సుమారు 600 మంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. గొలుగొండ నాతవరం మాకవరపాలెం మండలాల నుంచి అనేక వైసిపి కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పదవి వ్యామోహంతో మతిభ్రమించి దుష్ప్రచారం చేస్తున్నారని హబీబ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మినీ సభలో ఆయన ప్రసంగించారు పేద ప్రజలకు గృహాలు ఉండాలని దృక్పథంతో ప్రతి గ్రామంలో నిరుపేదలకు సొంతంగా ఇల్లు నిర్మించాలని ప్రభుత్వం ద్వారా ఇల్లు నిర్మాణం చేస్తున్నారని ఆయన తెలిపారు అంతేకాకుండా అమరావతిలో 6000 మందికి సెంటు స్థలం కేటాయిస్తే ఆ స్థలాన్ని సవాన్ని పాతి పెట్టడానికి కూడా పనిచేయదని చంద్రబాబు పోల్చడం ఆయనకు ప్రజలపై అహంకారానికి నిదర్శనం అన్నారు చంద్రబాబు ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి పదవిలోకి వచ్చిన విషయం ప్రజలు మరువరని ఆయన తెలిపారు. తన స్వార్థ రాజకీయాలతో కొడుకుని ముఖ్యమంత్రిని చేయాలని పగటి కలలు కంటున్నారని లోకేష్‌కు స్థానిక మంత్రివర్యులు అయ్యన్నపాత్రుడు పంచాయతీరాజ్ శాఖ తీసుకొని ఆయనకు మంత్రిగా చేశారని ప్రజల నుంచి నేరుగా వచ్చే మంత్రి కాదని దుయ్యబట్టారు చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే ఒంటరిగా పోటీ చేసి గెలవాలని ఆయన తెలిపారు గతంలో సిపిఐ సిపిఎం తో పొత్తు పెట్టుకొని ప్రభుత్వం స్థాపించారని

(మిగతా 2లో)

## అసోంలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఏడుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల దుర్మరణం



దారుణ రోడ్డు ప్రమాదం అసోంలో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు ఘటనా స్థలంలోనే మరణిచంగా.. మరో ఆరుగురు గాయపడిన ఉదంతం చోటు చేసుకుంది. ఈ (తెల్లవారుజామున) జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదానికి కారణం వేగంగా కారును నడపటమేనని చెబుతున్నారు.

గువాహటిలోని అసోం ఇంజనీరింగ్ కాలేజీలో థర్డ్ ఇయర్ చదువుతున్న పది మంది విద్యార్థులు నిన్న అర్థరాత్రి దాటినతర్వాత క్యాంపస్ నుంచి కారులో బయలుదేరారు.

వీరు ప్రయాణిస్తున్న కారు డ్రైవర్ అతి వేగంగా నడపటంతో అతను వాహనం మీద నియంత్రణ కోల్పోయాడు. ఈ తెల్లవారుజామున.. జలూక్ బరీ ప్రాంతంలో కారు డివైడర్ ను దాటుకొని ఎదురుగా వస్తున్న పికప్ వ్యాన్ ను బలంగా ఢీ కొట్టింది.

దీంతో.. కారులోని విద్యార్థుల్లో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ముగ్గురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. పికప్ వ్యాన్ లో ఉన్న ముగ్గురు కూడా గాయపడ్డారు. ప్రమాదంలో గాయపడిన వారిని గువాహటిలోని

(మిగతా 2లో)

# విశాఖ సమాచారమ్

మంగళవారం 30-05-2023

## గుండెపోటు - సొరకాయ

3000 సంవత్సరాల క్రితం మన భారతదేశంలో చాలా పెద్ద మహర్షి ఉండేవాడు.

అతని పేరు మహర్షి వాగ్వత్ జీ !!

అతను ఒక పుస్తకం రాశాడు

దాని పేరు అష్టాంగ హృదయం !!

(అస్తాంగ్ హృదయం)

మరియు ఈ పుస్తకంలో అతను రోగాలను నయం చేయడానికి 7000 సూత్రాలు వ్రాసాడు! అందులో ఇది ఒకటి మాత్రమే!!

వాగ్వత్ జీ వ్రాశారు, ఎప్పుడైనా గుండె చంపబడుతుందని! అంటే గుండె గొట్టాలలో అడ్డంకులు మొదలవుతాయి!

అంటే రక్తంలో ఎసిడిటీ పెరిగిపోయిందని!

మీరు అసిడిటీ అని అర్థం చేసుకుంటారు!

దీనినే ఇంగ్లీషులో అసిడిటీ అంటారు!!

అసిడిటీ రెండు రకాలు!

ఒకటి కడుపులోని ఆమ్లత్వం! మరియు ఒకటి రక్తం యొక్క ఆమ్లత్వం !!

మీ కడుపులో ఆమ్లత్వం పెరిగినప్పుడు! అప్పుడు మీరు ఇలా చెబుతారు.

కడుపులో మంటగా ఉంది !!

పులుపు పుల్లటి త్రేనుపు వస్తోంది!

నోటి నుండి నీరు వస్తోంది!

మరి ఈ ఎసిడిటీ మరింత పెరిగితే!

హైపర్‌యాసిడిటీ ఉంటుంది! మరియు కడుపు యొక్క ఆమ్లత్వం పెరిగినప్పుడు మరియు రక్తంలోకి వచ్చినప్పుడు, అప్పుడు రక్తంలో ఆమ్లత్వం ఉంటుంది. మరియు రక్తంలో ఆమ్లత్వం పెరిగినప్పుడు, ఈ ఆమ్ల రక్తం గుండె గొట్టాల నుండి బయటకు రాలేకపోతుంది! మరియు ట్యూబ్‌లలో అడ్డుపడుతుంది!

అప్పుడే గుండెపోటు వస్తుంది!! అది లేకుండా గుండెపోటు వచ్చేది కాదు!!

ఏ వైద్యుడూ చెప్పని ఆయుర్వేదంలోని అతి పెద్ద నిజం ఇదే!

ఎందుకంటే దీని చికిత్స చాలా సులభమైనది!!

చికిత్స ఏమిటి ??

రక్తంలో అసిడిటీ పెరిగినప్పుడు వాగ్వట్ జీ రాసారు! అప్పుడు మీరు ఆల్కలీన్‌గా ఉండే వాటిని వాడండి!

రెండు విషయాలు మీకు తెలుసా!

ఆమ్ల మరియు ఆల్కలీన్

ఇప్పుడు మీరు యాసిడ్ మరియు బేస్ కలిపితే ఏమవుతుంది!

మీరు యాసిడ్ మరియు ఆల్కలీన్ కలిపితే ఏమి జరుగుతుంది ??

తటస్థము అది అందరికి తెలిసిందే!!

కాబట్టి వాగ్వట్ జీ రాశారు!

రక్తంలో ఆమ్లత్వం పెరిగితే, క్షార పదార్థాలు తినండి!

అప్పుడు రక్తం యొక్క ఆమ్లత్వం తగ్గిపోతుంది.

కాబట్టి జీవితంలో గుండెపోటు వచ్చే అవకాశం ఎప్పుడూ ఉండదు!

ఇదంతా కథ!!

ఇప్పుడు మీరు అడిగేవి ఏవి ఆల్కలీన్ పెరగాలి అంటే మనం తినాలి ?

మీ వంటగదిలో ఆల్కలీన్‌గా ఉండే ఇలాంటివి చాలా ఉన్నాయి!

అత్యంత క్షార గుణాలున్నవి అన్నీ ఇంట్లో తేలిగ్గా దొరుకుతాయని కనుక ఇది మనందరికీ తెలుసు సొరకాయ!!

దీనినే దూధి అని కూడా అంటారు!!

ఇంగ్లీషులో బాటిల్ గార్డ్ అంటారు!!!

మీరు కూరగాయగా తింటారు! ఇంతకంటే క్షారగుణం మరొకటి లేదు!

కాబట్టి మీరు రోజూ సొరకాయ రసం తీసి తాగండి !!

లేదా పచ్చి సొరకాయ తినండి !!

రక్తంలోని అసిడిటీని తగ్గించే గొప్ప శక్తి సొరకాయకు ఉందని వాగ్వట్ జీ చెప్పారు.

ఎంత తినాలి /త్రాగాలి?

రోజుకు 200 నుండి 300 mg త్రాగండి!!

మీరు ఎప్పుడు తాగుతారు?

ఉదయం ఖాళీ కడుపుతో (మరుగుదొడ్డికి వెళ్లిన తర్వాత) త్రాగవచ్చు !!

లేదా అల్పాహారం అరగంట తర్వాత తాగవచ్చు !!

మీరు ఈ సొరకాయ రసాన్ని మరింత ఆల్కలీన్‌గా చేయవచ్చు!

దీనిలో 7 నుంచి 10 తులసి ఆకులు వేయండి

తులసి చాలా ఆల్కలీన్!!

దీనితో 7 నుంచి 10 పుదీనా ఆకులను కలపవచ్చు! పుదీనా కూడా చాలా క్షారమే! దీనితో మీరు బ్లాక్ సాల్ట్ లేదా సైన్ధవఉప్పు వేయండి!

ఇది చాలా ఆల్కలీన్ కూడా!!

అయితే గుర్తుంచుకో ఉప్పు నలుపు లేదా రాయి లాగా ఉండాలి !

ఆ ఇతర అయోడైజ్డ్ ఉప్పును ఎప్పుడూ వేయవద్దు !!

ఈ అయోడైజ్డ్ ఉప్పు ఆమ్లమైనది !

కాబట్టి మిత్రులారా, మీరు తప్పకుండా ఈ సొరకాయ రసాన్ని తీసుకోవాలి !!

2 నుండి 3 నెలల వ్యవధిలో మీ హార్ట్ బ్లాక్‌లన్నింటినీ నయం చేస్తుంది !!

21వ రోజు మీరు చాలా ఎఫెక్ట్‌ను చూడటం ప్రారంభిస్తారు!

మీకు ఎలాంటి ఆపరేషన్ అవసరం లేదు!

దీనిని మన భారతదేశంలోని ఆయుర్వేదంతో ఇంట్లోనే చికిత్స చేస్తారు ! మరియు మీ విలువైన శరీరం మరియు లక్షల రూపాయలు ఆపరేషన్ నుండి ఆదా చేయబడతాయి!

## "జగనన్నకు చెబుదాం" అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం చూపరాదు: కలెక్టరు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ''జగనన్నకు చెబుదాం'' అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం చూపరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున పేర్కొన్నారు . సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ''జగనన్నకు చెబుదాం'' కార్యక్రమంలో ఆయన పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన వెబ్ సైట్ లో నమోదైన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ప్రతి అర్జీని 24 గంటల్లోగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపాలన్నారు. పోర్టల్లో వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. జగనన్నకి చెబుదాం అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ ఎల్ ఎ పీరియడ్ అవ్వకముందే పిటిషన్ దారునితో మాట్లాడి వారికి వివరాలు తెలియజేసి పరిష్కరించాలన్నారు. ఎండోర్స్మెంట్ చేసేటప్పుడు అధికారులు దానిని నిర్ధారించి చేయాలన్నారు.

అర్జీదారునికి ఇచ్చే సమాధానం పూర్తి వివరాలుతో ఉండాలన్నారు . అసంపూర్తిగా లేకుండా చూడాలన్నారు. పెండింగ్ దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు తమకు అందిన దరఖాస్తులను పూర్తిగా చదివి, ఒకవేళ అది తమ శాఖకు సంబంధించింది కానట్లయితే దానిని సంబంధిత అధికారులకు పంపాలని, ఇటువంటి దరఖాస్తులను మానిటర్ చేయాలని డిఆర్వోకి సూచించారు. జీవీఎంసీకి అర్జీలు అధికంగా వస్తున్నాయని, ఇంప్రూవ్మెంట్ చేయాలని తెలిపారు. గడువు తీరినప్పటికి వివిధ శాఖల లో అర్జీలు పెండింగ్ లో ఉండడం పై ఆరా తీశారు. అందరు విభాగాధిపతులు ప్రజల నుంచి వచ్చే అర్జీలు పట్ల అత్యంత శ్రద్ధ వహించి పరిష్కారం చూపాలన్నారు..

అనంతరం ప్రజల దగ్గర నుండి జిల్లా కలెక్టరు డా.ఎ. మల్లికార్జున విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 163 విజ్ఞప్తులు అందాయి.

ఈకార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె. ఎస్. విశ్వనాధన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎస్ శ్రీనివాస మూర్తి, ఆర్డీవో హుస్సేన్ సహబ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ కృతికా శుక్లా



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** గౌరవ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఈ నెల 31వ తేదీన జేఎన్‌టీయూ 9వ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు కాకినాడకు వస్తున్న సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లా.. జేఎన్‌టీయూ వీసీ జీవీఆర్ ప్రసాద్ రాజు, అడిషనల్ ఎస్పీ బి.సత్య నారాయణ, ఆర్ అండ్ బి, రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులతో కలిసి కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో ఉన్న హెలిప్యాడ్, జేఎన్టీయూలో గెస్ట్ హౌజ్, సభా వేదిక వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలిగించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కలెక్టరు కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. పోలీస్ పరేడ్ మైదానం నుంచి జేఎన్టీయూ వరకు కాన్వాయ్, ఇతర భద్రతా ఏర్పాట్లను పోలీస్ అధికారులతో చర్చించి, క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలన్నారు. సభా వేదిక వద్ద గౌరవ అతిథులు, ప్రజాప్రతినిధులు, విశ్వవిద్యాలయం అధ్యాపక బృందం, విద్యార్థులు కలిపి సుమారుగా 1,200 మంది కూర్చునే విధంగా సీటింగ్, ఇతర ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టరు కృతికా శుక్లాకు జేఎన్‌టీయూ వీసీ ప్రసాద్ రాజు వివరించారు. ఈ పర్యటనలో కలెక్టరు వెంట జేఎన్టీయూ రిజిస్ట్రార్ డా. ఎల్.సుమలత, రెక్టార్ కేవీ రమణ, ఆర్ అండ్ బి ఎస్ఈ కె.హరిప్రసాద్ బాబు, ఏఆర్.డీఎస్పీ అప్పారావు, కాకినాడ ఆర్‌డీవో బీవీ రమణ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, కాకినాడ అర్బన్, రూరల్ తహసీల్దార్లు సీతాపతిరావు, మురార్జీ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పార్లమెంట్‌ను చెక్కిన శిల్పి..



దేశ చరిత్రలో సరికొత్త ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించే పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అట్టహాసంగా ప్రారంభించారు. 64,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన ఈ భవనం.. దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తిని అడుగడుగునా ప్రతిబింబిస్తోంది. మరి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఈ నూతన భవనాన్ని చెక్కిన శిల్పి ఎవరో తెలుసా..? ప్రముఖ ఆర్కిటెక్ట్ బిమల్ హస్ముఖ్ పటేల్

ఎవరీ బిమల్ పటేల్..

నూతన పార్లమెంట్ భవన రూపాన్ని డిజైన్ చేసింది గుజరాత్‌కు చెందిన హెచ్‌సీపీ డిజైన్స్ అనే సంస్థ. దాని యజమానే బిమల్ పటేల్ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన పటేల్ 1961 ఆగస్టు 31న జన్మించారు. ఆర్కిటెక్చర్ కళ పటేల్‌కు ఆయన తండ్రి నుంచే వచ్చింది. ఆయన తండ్రి హస్ముఖ్ చందూలాల్ పటేల్ వాస్తుశిల్పి. ఆయనే 1960లో హెచ్‌సీపీ సంస్థను ప్రారంభించారు. తండ్రికి తగ్గ వారసుడిగా బిమల్ పటేల్ కూడా ఇదే రంగంలోకి అడుగుపెట్టారు. అహ్మదాబాద్‌లోని సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ప్లానింగ్ అండ్ టెక్నాలజీలో ఆర్కిటెక్చరల్ ఎడ్యుయేషన్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆ తర్వాత విదేశాలకు వెళ్లి.. కాలిఫోర్నియా యూనివర్శిటీ నుంచి రీజినల్ ప్లానింగ్‌లో పీహెచ్‌డీ సాధించారు. తాను చదివిన CEPT యూనివర్శిటీకి 2012లో ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఓవైపు విద్యావేత్తగా కొనసాగుతూనే హెచ్‌సీపీ సంస్థనూ నడిపిస్తున్నారు.

**త్రికోణ ఆకారం అందుకే..**

2019లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సెంట్రల్ విస్టా పునర్నిర్మాణ ప్రాజెక్ట్‌లో హెచ్‌సీపీ డిజైన్స్ సంస్థ కన్సల్టెన్సీ బిడ్‌ను దక్కించుకుంది. అలా పార్లమెంట్‌ను డిజైన్ చేసే బాధ్యత బిమల్ పటేల్‌కు దక్కింది. దేశ అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలకు చిహ్నంగా సరికొత్తగా పార్లమెంట్ భవనాన్ని ఆయన డిజైన్ చేశారు. 'రైజింగ్ ఇండియా'ను ప్రతిబింబించేలా దీన్ని తీర్చిదిద్దామని బిమల్ తెలిపారు. ఇక.. పాత పార్లమెంట్ వృత్తాకారంలో ఉండగా.. కొత్త పార్లమెంట్‌ను త్రికోణాకృతిలో తీర్చిదిద్దారు. దీని వెనుక ఓ ప్రత్యేక కారణం ఉందట. ''దేశంలోని అన్ని సంస్కృతుల్లో త్రిభుజాలకు పవిత్ర ప్రాముఖ్యత ఉంటుంది. ఉదాహరణకు శ్రీయంత్రం, త్రిమూర్తులు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో.. అందుకే ఆ నిర్మాణాన్ని ఎంచుకున్నాం. ఇక, లోక్‌సభ, రాజ్యసభ, సెంట్రల్ లాన్ ఇలా మూడు ప్రధాన భాగాలుగా పార్లమెంట్‌ను డిజైన్ చేశాం'' అని బిమల్ పటేల్ ఓ సందర్భంలో తెలిపారు.

పార్లమెంట్‌తో పాటు బిమల్ పటేల్ ఎన్నో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు డిజైన్ చేశారు. అహ్మదాబాద్‌లోని సబర్మతి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్, వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ధామ్, పూరీలోని జగన్నాథ ఆలయ మాస్టర్ ప్లానింగ్‌ను రూపొందించింది ఈయన సంస్థే. తన ప్రతిభతో ఎన్నో అవార్డులు పొందారు. ఆయన సేవలకు గానూ.. 2019లో కేంద్ర ప్రభుత్వం బిమల్‌ను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

## తిరుమల ఘాట్ రోడ్డులో బోల్తాపడిన టెంపో.. 13 మందికి గాయాలు



**తిరుమల:** తిరుమల నుంచి తిరుపతికి మొదటి ఘట్ రోడ్డు మీదుగా కిందికి దిగుతున్న టెంపో వాహనం బోల్తాపడింది. కర్ణాటకలోని కోలార్‌కు చెందిన భక్తులు.. శ్రీవారిని దర్శించుకొని మొదటి ఘాట్ రోడ్డులో కిందికి దిగుతుండగా ఆరో మలుపు వద్ద వాహనం రోడ్డు పక్కన ఉన్న రక్షణ గోడను ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో 13మంది భక్తులు గాయపడ్డారు. ఘాట్ రోడ్డు భద్రతా సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అంబులెన్స్‌కు సమాచారం అందించారు.

గాయపడిన భక్తులను ప్రభుత్వ రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన భక్తులకు మెరుగైన చికిత్స అందించాలని తితిదే ఈవో ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. జేఈవో వీరబ్రహ్మం క్షతగాత్రులను రుయా నుంచి బర్డ్ హస్పిటల్‌కు తరలించేందుకు చర్యలు చేపట్టారు. ఘాట్ రోడ్డులో వరుసగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఈవో ధర్మారెడ్డి విజిలెన్స్ అధికారులను ఆదేశించారు.

## ఎన్టిపిసి కార్మికులకు ఒకే రకం గేటు పాస్ ఇవ్వాలి : బిఎంఎస్

పరవాడ, (విశాఖ సమాచారమ్): ఎన్టిపిసి సింహాద్రి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఒకే రకం గేటు పాసు ఇవ్వాలని బి ఎం ఎస్ యూనియన్ ఎన్టిపిసి మెయిన్ గేట్ వద్ద సోమవారం నిరసన తెలిపారు. డస్ట్ అలవెన్స్ పెంచాలని, రైల్వే ట్రాక్ లో పనిచేస్తున్న కార్మికులకు పెట్రోల్ అలవెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో యూనియన్ అధ్యక్షులు బొట్ట రమణ, కార్యదర్శి సత్యనారాయణ , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ రైలులో సీఎం స్టాలిన్.. రెండున్నర గంటల్లో 500కి.మీల ప్రయాణం



**టోక్యో:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ జపాన్‌లో పర్యటిస్తున్నారు. తమిళనాడుకు భారీగా విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా జపాన్‌కు వెళ్లిన స్టాలిన్.. ఆదివారం బుల్లెట్ రైలు ఎక్కారు. జపాన్‌లోని ఒసాకా నగరం నుంచి రాజధాని నగరం టోక్యో వరకు రైలులోనే ప్రయాణం చేసిన ఫొటోలను ఆయన షేర్ చేశారు. వేగవంతమైన ఇలాంటి బుల్లెట్ రైలు సర్వీసులు భారతీయ పౌరులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ''ఒసాకా నుంచి టోక్యోకు బుల్లెట్ రైలులో ప్రయాణం చేశా. దాదాపు రెండున్నర గంటల లోపే 500 కి.మీల మేర ప్రయాణం సాగింది'' అని పేర్కొంటూ తన జర్నీకి సంబంధించిన ఫొటోలను ట్విటర్‌లో షేర్ చేశారు.

తమిళనాడు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంగా స్టాలిన్ సింగపూర్, జపాన్ పర్యటనలకు బయల్దేరి వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అక్కడి బుల్లెట్ రైలులో ప్రయాణం చేసిన ఆయన.. డిజైన్‌లోనే కాకుండా వేగం, నాణ్యతలోనూ బుల్లెట్ రైలుకు సమానమైన రైల్వే సేవలు మన దేశంలో రావాలన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం కలగడంతో పాటు వారి ప్రయాణాలు సులభతరం కావాలని ఆకాంక్షిస్తూ futurein-dia అనే హ్యాష్‌ట్యాగ్‌ను జత చేశారు. అలాగే, జపాన్‌లో ఉన్న తమిళులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తమిళుల సంస్కృతిని చాటి చెప్పేలా అక్కడి చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆకట్టుకున్నాయన్నారు.

## ఢిల్లీలో బాలిక దారుణ హత్య

ఢిల్లీలోని షహబాద్ డెయిరీ ప్రాంతంలో ఓ షాకింగ్ ఘటన కలకలం రేపుతోంది. 16 ఏళ్ల మైనర్ బాలిక ను ఆమె స్నేహితుడు అత్యంత దారుణంగా హత్య చేశాడు. బాలికపై కత్తితో విచక్షణారహితంగా పొడిచాడు. ఒకటికాదు రెండుకాదు 20సార్లు కత్తిపోట్లు పొడిచిన ఆ ఉన్మాది అంతటితో ఆగకుండా పెద్ద బండరాయితో ఆ బాలిక తలపై అనేకసార్లు మోదాడు. ఛిద్రమైన శరీరంతో రక్తపు మడుగులో గిలగిల కొట్టుకుంటూ బాలిక అక్కడికక్కడే మృతి చెందింది.

న్యూఢిల్లీ: దేశరాజధాని ఢిల్లీలోని షహబాద్ డెయిరీ ప్రాంతంలో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. 16 ఏళ్ల మైనర్ బాలికను ఆమె స్నేహితుడు అత్యంత కిరాతకంగా హత్య చేశాడు. బాలికను కత్తితో విచక్షణారహితంగా పొడిచాడు. ఒకటికాదు రెండుకాదు ఏకంగా 20 సార్లు కత్తిపోట్లు పొడిచిన ఆ ఉన్మాది అంతటితో ఆగకుండా పెద్ద బండరాయితో తలపై పలుమార్లు మోదాడు.

ఛిద్రమైన శరీరంతో రక్తపు మడుగులో గిలగిల కొట్టుకుంటూ బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. అతి భయంకరమైన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఫుటేజ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో నెటిజన్లను కలవరపెట్టేంత దారుణంగా ఉంది. కాగా హత్య జరుగుతున్న సమయంలో పలువురు స్థానికులు అక్కడే ఉన్నారు. అయితే నిందితుడిని అడ్డుకునేందుకు ఎవరూ సాహసం చేయలేకపోయారు. ఓ యువకుడు హంతకుడిని అడ్డుకునేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.

కాగా హత్యకు గురయిన బాలిక పేరు సాక్షి (16). సాహిల్ అనే స్నేహితుడు ఈ దారుణానికి ఒడిగట్టాడు. నరరూప రాక్షసుడిలా కత్తితో కనికరం లేకుండా 20 సార్లు పొడిచాడు. ఢిల్లీలోని షహబాద్‌లోని జేజే కాలనీలో సాక్షి తన ఇంటి బయట కత్తిపోట్లకు గురైంది. ఈ దారుణ ఘటన సీసీటీవీ కెమెరాలో రికార్డైంది. అయితే ఇంత కిరాతక హత్యకు కారణం ఏంటనేది ఇంకా తెలియరాలేదు.

ఈ విషాద ఘటనను అడ్డుకోలేక ఆ ప్రాంతంలోని ప్రత్యక్ష సాక్షులు, నివాసితులు నివ్వెరపోయారు. సాహిల్ దుర్మార్గపు చబాటసారులు నిస్సహాయంగా చూశారు తప్ప ఏమీ చేయలేకపోయాడు. ఓ యువకుడు సాహిల్ చేయి పట్టుకుని అడ్డుకునే ప్రయత్నం చేశాడు. కానీ చివరికి అతనిని ఆపడానికి ధైర్యం చేయలేకపోయాడు. అత్యంత దారుణమైన ఈ ఘటనపై ఢిల్లీ కమిషన్ ఫర్ ఉమెన్ చీఫ్ ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసింది.

## బరువు తగ్గించటంతో పాటు ఆరోగ్యాన్నిచ్చే సోంపు వాటర్



సోంపు లేదా సోపు వాటర్ నిత్యం సేవించడం వల్ల మన పొట్టకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు వాటర్ మన శరీరాన్ని చల్లబరుస్తుంది. సోంపు లో ఐరన్, మినరల్స్, పొటాషియం,విటమిన్ సి, జింక్ ఫాస్పరస్, మాంగనీస్, సెలీనియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చాలామంది బరువు తగ్గడం కోసం కూడా నిత్యం సోంపు వాటర్ తాగుతారు.

ఒక గ్లాసు నిండా నీళ్ల తీసుకుని అందులో కొన్ని సోంపు గింజలు వేసుకుని రాత్రంతా నానబెట్టి ఉదయం పరగడుపున సోంపు వాటర్ తాగితే ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని చెబుతారు. సోంపు శరీరానికి హానిచేసే ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తుంది. అనేక క్యాన్సర్ల రాకుండా తగ్గించడంలో సోంపు పనిచేస్తుంది. ఇది రక్తంలోని చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. సోంపు గింజలతో చేసుకునే పానీ యం వల్ల మన కళ్ళకు మేలు జరుగుతుంది.

సోంపు శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. సోంపు శ్వాసకోశ సంబంధిత సమస్యలను, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. శరీరంలోని టాక్సిన్స్ ను తొలగించడంలో కూడా సోంపు గణనీయమైన పాత్ర పోషిస్తుంది. అయితే సోంపు వాటర్ ను ఎక్కువగా తాగడం వల్ల సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం కూడా ఉంది.

సోంపు ఈస్ట్రోజనిక్ లక్షణాలను కలిగి ఉంటుంది. కాబట్టి గర్భిణీ స్త్రీలు ఎక్కువగా దీన్ని తాగితే హాని కలుగుతుందని చెబుతారు. అంతేకాదు కొంతమందికి సోంపు అలర్జీ ఉంటుంది. అటువంటి వారు సోంపు వాటర్ తాగితే వారు అలర్జీ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇదే సమయంలో క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్నవారు, క్షయ వ్యాధి నివారణకు మందులు వాడేవారు సోంపు వాటర్ తాగడానికి ముందు వైద్యుని తప్పనిసరిగా సంప్రదించాల్సిందే.

తీవ్రమైన అనారోగ్య సమస్యలు లేకపోతే సోంపు వాటర్ ను తాగడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. సోంపు వాటర్ బరువు తగ్గించడంతో పాటు, శరీర వేడిని అదుపులో ఉంచుతుంది. జీవక్రియను పెం చుతుంది. కడుపును నిండుగా ఉంచుతుంది. శక్తిని వేగంగా శరీరానికి అందించటంలో సహాయపడుతుంది.

# ఈ లక్షణాలు ఉంటే అది హైపోథైరాయిడిజం

మీరు ప్రతిదీ సరిగ్గా చేస్తున్నారా మరియు ఇప్పటికీ అలసిపోతున్నారా? మీకు క్రమరహిత పీరియడ్స్ ఉన్నాయా? కారణం లేకుండానే బరువు పెరుగుతున్నారా? అవును. అలా అయితే, మీకు థైరాయిడ్ సమస్య ఉండవచ్చు. ఈ థైరాయిడ్ వ్యాధిలో రెండు ప్రధాన రకాలు ఉన్నాయి. ఒకటి హైపోథైరాయిడిజం మరియు మరొకటి హైపర్ థైరాయిడిజం. హైపర్ థైరాయిడిజం అనేది అతి చురుకైన థైరాయిడ్. అదే సమయంలో హైపో థైరాయిడిజం అనేది పనికిరాని థైరాయిడ్. ఈ రెండింటిలో, హైపోథైరాయిడిజం సర్వసాధారణం మరియు హషిమోటోస్ థైరాయిడిటిస్ దీనికి అత్యంత సాధారణ కారణం.

ఇది స్వయం ప్రతిరక్షక స్థితి మరియు పురుషుల కంటే మహిళల్లో ఎక్కువగా సంభవిస్తుంది. ఆహార పోషణతో మీ థైరాయిడ్‌ను ఎలా నిర్వహించవచ్చో ఇక్కడ ఉంది.

**హైపోథైరాయిడిజం యొక్క లక్షణాలు:** హైపోథైరాయిడిజం సాధారణంగా వంధ్యత్వం, హార్మోన్ల అసమతుల్యత, బరువు పెరగడం, అలసట, ఆందోళన, కండరాల నొప్పి మరియు కీళ్ల దృఢత్వం వంటి లక్షణాలతో సంబంధం కలిగి ఉంటుంది. అజీర్ణం, యాసిడ్ రిఫ్లక్స్, ఉబ్బరం, మలబద్ధకం మరియు %×దీమ్% (ప్రకోప ప్రేగు సిండ్రోమ్) వంటి జీర్ణ మరియు గట్ ఆరోగ్య సమస్యలు దాని తక్కువగా తెలిసిన కొన్ని లక్షణాలు. కానీ, ఈ లక్షణాలను తరచుగా ప్రజలు పట్టించుకోరు.

**థైరాయిడ్ మరియు గట్ కనెక్షన్:** మీరు ఏదైనా తిన్నప్పుడు, లాలాజలం సహాయంతో నోటిలో జీర్ణక్రియ ప్రారంభమవుతుంది. ఇప్పుడు, మీరు మీ ఆహారాన్ని నమిలి మింగినప్పుడు, అది మీ కడుపులోకి వెళు తుంది. హైపోథైరాయిడిజం జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారాన్ని తరలించడానికి అవసరమైన చలనం లేదా కదలికలో పనిచేయకపోవడాన్ని కలిగిస్తుంది. ఇది అజీర్ణం మరియు పేగు ఆరోగ్యం దెబ్బతింటుంది. మీ రోగనిరోధక వ్యవస్థలో 70 శాతం మీ ప్రేగులలో నివసిస్తుందని తెలుసు. అందువల్ల, గట్ బ్యాక్టీరియాలో అసమతుల్యత స్వయం



ప్రతిరక్షక పరిస్థితుల వెనుక ఒక ముఖ్య అంశం.

**పోషకాలు:** అయోడిన్, సెలీనియం, జింక్, ఐరన్, బి విటమిన్లు, విటమిన్ ఎ మరియు టైరోసిన్ వంటి ఆరోగ్యకరమైన థైరాయిడ్ పనితీరుకు అవసరమైన కీలక పోషకాలను విచ్ఛిన్నం చేసే మరియు గ్రహించే మన శరీర సామర్థ్యాన్ని గట్ బ్యాక్టీరియా యొక్క కూర్పు ప్రభావితం చేస్తుంది. ఆటో ఇమ్యూన్ థైరాయిడ్ వ్యాధి ఉన్న వ్యక్తులు తరచుగా ఈ పోషకాలలో లోపం కలిగి ఉంటారు. కాబట్టి, ఇది గట్ హెల్త్ మరియు థైరాయిడ్ ఆరోగ్యం మధ్య లింక్. రెండూ పరస్పరం అనుసంధానించబడి ఉన్నాయి. వీటిలో ఒకదానిని చికిత్స చేయకుండా వదిలేస్తే, అది శరీరంలో సమస్యలను కలిగిస్తుంది.

**ఆహారం మరియు పోషకాహారం థైరాయిడ్ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయా?** ఆరోగ్యకరమైన ఆహారం మీ పరిస్థితి మరియు లక్షణాలను మెరుగ్గా నిర్వహించడంలో మీకు సహాయపడుతుంది. మీ థైరాయిడ్ సమస్యను నిర్వహించడానికి మీరు గుర్తుంచుకోవలసిన విషయాలు ఉన్నాయి.

**ట్రిగ్గర్ ఆహారాలను తొలగించండి:** ఆటో ఇమ్యూన్ డిజార్డర్స్ ఉన్నవారికి గ్లూటెన్ ప్రధాన ట్రిగ్గర్‌లలో ఒకటి. ఇది వాపును ప్రేరేపిస్తుంది మరియు థైరాయిడ్ లక్షణాలను పెంచుతుంది. అందువల్ల, మీకు థైరాయిడ్ సమస్య ఉంటే మీ ఆహారం నుండి తొలగించడం చాలా ముఖ్యం. ఇది కాకుండా, శుద్ధి చేసిన మరియు ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్లు, శుద్ధి చేసిన చక్కెర మరియు కృత్రిమ స్వీటెనర్లను పూర్తిగా నివారించాలి.

**మీ గట్ కోసం ప్రోబయోటిక్స్** : థైరాయిడ్ పనితీరు మీ ప్రేగు ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి మీరు వాపును కలిగించే ఆహారాలను నివారించినప్పుడు, అది సానుకూల ప్రభావాన్ని కలిగి ఉంటుంది. అలాగే, పిక్లింగ్ వెజిటేబుల్స్, సౌర్‌క్రాట్ మరియు కిమ్చి వంటి ప్రోబయోటిక్-రిచ్ ఫుడ్స్‌తో మీ గట్ బ్యాక్టీరియాకు అనుబంధంగా పని చేయండి. ఈ ఆహారాలు మీ జీర్ణవ్యవస్థను అదుపులో ఉంచుతాయి.

**పోషక ఆహారాలు** : థైరాయిడ్ సమస్యలను నిర్వహించడానికి మీరు మీ ఆహారంలో కొన్ని పోషకాలను జోడించాలి. అవి అయోడిన్, సెలీనియం, జింక్, ఐరన్, టైరోసిన్, బి విటమిన్లు మరియు విటమిన్ ఎ.

**అయోడిన్: కూరగాయలు, రొయ్యలు, పాలు, గుడ్లు, సీఫుడ్ :**

**సెలీనియం:** బ్రెజిల్ నట్స్, సీఫుడ్, పౌల్ట్రీ

**జింక్:** గుల్లలు, ఎర్ర మాంసం, గుమ్మడికాయ గింజలు

**ఇనుము:** ఎర్ర మాంసం, ఆకుకూరలు, కాయధాన్యాలు, గుమ్మడికాయ గింజలు

**టైరోసిన్:** మాంసం, చేపలు, షెల్ఫిష్, పౌల్ట్రీ, గుడ్డులోని తెల్లసొన, పెరుగు, గుమ్మడికాయ గింజలు, అవకాడో బి

**విటమిన్లు:** రంగురంగుల కూరగాయలు మరియు పండ్లు

**విటమిన్ ఎ:** చిలగడదుంపలు, క్యారెట్లు, ఆకుకూరలు, బెల్ పెప్పర్స్, కాడ్ లివర్ ఆయిల్, గుడ్డు సొనలు

**ఒత్తిడిని తగ్గించడానికి అడాప్టోజెన్లు:** ఒత్తిడి అంతర్లీన థైరాయిడ్ పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తుంది. అయినప్పటికీ, కొందరు వ్యక్తులు ఆరోగ్యకరమైన ఒత్తిడి ప్రతిస్పందనకు మరియు నాడీ వ్యవస్థను శాంతపరచడానికి అశ్వగంధ వంటి అడాప్టోజెనిక్ హెర్బ్స్ నుండి ప్రయోజనం పొందవచ్చు. ఇది మీ ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు థైరాయిడ్ సమస్యల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది.

**టాక్సిన్స్‌కు గురికాకుండా ఉండండి** : ఫిల్టర్ చేసిన నీటిని తీసుకోవాలి. ఎక్కువ నీరు త్రాగడం మీ మొత్తం ఆరోగ్యానికి మంచిది. మీరు ఎక్కువ సమయం గడిపే చోట మెరుగైన గాలి నాణ్యతను పొందండి. మరియు మీ వాతావరణంలో మీరు బహిర్గతమయ్యే టాక్సిన్స్ మొత్తాన్ని తగ్గించడానికి క్లీన్ డైట్ తినాలని గుర్తుంచుకోండి.

**అనారోగ్యకరమైన ఆహారాలు** : థైరాయిడ్ సమస్యలు సరికాని ఆహారంతో దగ్గరి సంబంధం కలిగి ఉంటాయి. కాబట్టి అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లలో మునిగిపోకండి. ఆహారంతో మీ సంబంధం గురించి సానుకూలంగా ఉండండి మరియు ఎల్లప్పుడూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అనుసరించండి. ఈ మార్పులు ఒకరి జీవిత నాణ్యతను గాఢంగా మెరుగుపరచగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.



# వేసవికాలంలో చర్మం పొడిబారి నిర్జీవంగా మారిందా?

వేసవిలో చర్మ సమస్యలు బాధిస్తాయి. పొడి వాతావరణం వల్ల చర్మం పొడిబారి నిర్జీవంగా మారుతుంది. దీంతో పాటు ఎండలో బయటకు వెళ్తే సూర్య కిరణాల వల్ల చర్మం కందిపోతుంది. పొడిబారిన చర్మం మరింత చికాకు పెడుతుంది. ఈ వేసవి ఎండ నేరుగా చర్మంపై పడకుండా జాగ్రత్త పడాలని నిపుణులు సూచిస్తుంటారు.

ముఖ చర్మం సహజ తేమను కోల్పోయి పొడిగా మారడం వల్ల చికాకు, పిగ్మెంటేషన్, ఇతర చర్మ సమస్యలు తలెత్తుతాయి. ఈ వేసవిలో చర్మాన్ని కాపాడుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో, ఎలాంటి చిట్కాలతో చర్మ సమస్యలు దూరమవుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

హైడ్రేటింగ్, ప్లంపింగ్ సీరమ్‌లను ఉపయోగించాలి: చర్మాన్ని మెరిసేలా చేయడమే కాకుండా హానికరమైన యూవీ కిరణాలు, కాలుష్యం నుండి హైడ్రేటింగ్, ప్లంపింగ్ సీరమ్ లు కాపాడతాయి. ఇవి చర్మానికి తేమను అందిస్తాయి. సీరమ్‌లు యాంటీ ఏజింగ్ ప్రయోజనాలు అందిస్తాయి.

జెల్ మాయిశ్చరైజర్ వాడాలి: మాయిశ్చరైజర్ వాడటం వల్ల



చర్మం తేమను కోల్పోదు. ఆరోగ్యకరమైన చర్మానికి మంచి మాయిశ్చరైజర్ కీలకం. వేసవిలో, తేలికైన లేదా జెల్ ఆధారిత మాయిశ్చరైజర్ వాడటం ముఖ్యం. ఇది చర్మం పొడిబారకుండా కాపాడుతుంది.

సన్‌స్క్రీన్ అప్లై చేసుకోవాలి: సన్ ప్రొటెక్షన్ ఫ్యాక్టర్ - SPF అధికంగా ఉన్న సన్‌స్క్రీన్ ఎంచుకోవాలి. దీని వల్ల వేసవికాలంలో సూర్య కిరణాల వల్ల చర్మ దెబ్బతినకుండా కాపాడుకోవచ్చు. ఎండల వల్ల చెమట వచ్చి జిడ్డుగా మారుతుంది. మ్యాట్ ఫినిషింగ్ తో కూడిన సన్‌స్క్రీన్‌ని ఎంచుకోవాలి.

హైడ్రేటింగ్ ఫేస్ మాస్క్‌లను వాడాలి: మాయిశ్చరైజింగ్ ఫేస్ మాస్క్‌తో చర్మానికి అదనపు తేమ అందుతుంది. కలబంద, తేనె, అవొకాడో లేదా దోసకాయ వంటి వాటితో తయారు చేసిన ఫేస్ మాస్క్ లను వాడాలి. అవి చర్మాన్ని హైడ్రేట్ చేస్తాయి.

ఎక్కువ నీళ్లు తాగాలి: కాలంతో సంబంధం లేకుండా రోజూ తగినన్ని నీరు తాగాలి. వేసవికాలంలో మూత్రం రూపంలో, చెమట రూపంలో శరీరం నుండి పోయిన నీటిని భర్తీ చేసేం దుకు పుష్కలంగా నీరు తాగాలి. దీని వల్ల చర్మం తేమగా ఉంటుంది.

సీజనల్ పండ్లు, కూరగాయలు తినాలి: పుచ్చకాయలు, నారింజలు, దోసకాయ, స్ట్రాబెర్రీ వంటి నీటి శాతం ఎక్కువుండే ఆహారాలను తీసుకోవడం ద్వారా శరీరాన్ని తేమగా ఉంచుకోవచ్చు. పండ్లు, కూరగాయలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. అలాగే టీ, కాఫీ వంటి వాటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ కు గురయ్యే అవకాశాలు ఎక్కువ.

## చర్మ నిగారింపు, అందం కావాలంటే దానిమ్మ తింటే చాలు



చాలామందికి పండ్లతో కలిగే పూర్తి ప్రయోజనాలు తెలియవు. ఫ్రూట్స్ అంటే కేవలం ఆరోగ్యానికే అనుకుంటారు. కానీ పండ్లతో ఆరోగ్యపరంగానే కాకుండా అందాన్ని కూడా పరి రక్షించుకోవచ్చు. మీ అందానికి మెరుగులు దిద్దవచ్చు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి

పండ్లలో దానిమ్మ చాలా ప్రత్యేకం. దాదాపు అందరూ నిస్సంకోచంగా తినగలిగే ఫ్రూట్ ఇది దానిమ్మలో ఆరోగ్యపరమైన ప్రయోజనాలు అధికం. దానిమ్మ పండ్లను కేవలం ఆరోగ్యపరంగానే చాలామంది పరిగణిస్తుంటారు. అటు వైద్యులు కూడా బలహీనత దూరం చేసేందుకు దానిమ్మ పండ్లు తినమని సూచిస్తుంటారు. శరీరంలో హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచడంలో దానిమ్మ పండ్లు చాలా కీలకంగా ఉపయోగపడతాయి. అదే సమయలో చర్మ సంరక్షణలో కూడా దానిమ్మ పండ్లు అద్భుతంగా ఉపయోగపడతాయి. దానిమ్మను రోజూ క్రమం తప్పకుండా సేవించడం వల్ల చర్మానికి నిగారింపు వస్తుంది. చర్మం రంగు తేలుతుంది. చర్మ సంబంధిత చాలా సమస్యలు దూరమౌతాయి. పింపుల్స్, యాక్నే వంటి సమస్యలుంటే దానిమ్మ పండ్లతో దూరం చేసుకోవచ్చు.

దానిమ్మ గింజలతో మీ ముఖంపై స్క్రబ్ కూడా చేయవచ్చు. దానిమ్మ గింజల పేస్ట్‌ను మీ ముఖంపై రాయడం వల్ల డెడ్ స్కిన్ తొలగిపోతుంది. దానిమ్మ గింజల స్క్రబ్ తయారీ కూడా సులభమే. కొన్ని దానిమ్మ గింజల్ని రుబ్బుకోవాలి. ఇందులో కొద్దిగా రోజ్ వాటర్ కలిపితే చాలు. ఇప్పుడీ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని కాస్సేపటి తరువాత నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.

దానిమ్మ గింజల జ్యూస్ కూడా ఆరోగ్యంతో పాటు అందాన్ని కాపాడుతుంది. ఇందులో పుష్కలంగా లభించే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా ఏజీయింగ్ సమస్య తగ్గుతుంది. ఇందులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. మీ ముఖంపై ముడతలు పడకుండా కాపాడుతుంది. రోజూ దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల ముఖానికి నిగారింపు కలుగుతుంది.

చర్మాన్ని అందంగా మార్చేందుకు హైడ్రేట్‌గా ఉంచేందుకు దానిమ్మ నూనె అద్భుతంగా ఉపయోగపడుతుంది. దానిమ్మ నూనె రాయడం వల్ల ముఖంపై ముడతలు ఏమైనా ఉంటే తొలగిపోతాయి. ఇందులో ఉండే ఒమేగా 5 ఫ్యాటీ యాసిడ్స్ , ఫైటోస్ట్రోల్ చర్మంలోని కొలాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి.

# వేసవి వేడి నుంచే ఉపశమనానికి అదిరిపోయే చిట్కా..



శారీరక. మానసిక ఆరోగ్య సమస్యలకు యోగా సమర్థవంతమైన. సహజమైన నివారణ అని చాలా మంది నమ్మకం. సూర్య నమస్కారానికి సంబంధించిన అసంఖ్యాక ప్రయోజనాల గురించి మనకు తెలిసినప్పటికీ ముఖ్యంగా వేసవి వేడిలో శరీరాన్ని చల్లబరచడంలో చంద్ర నమస్కారం పోషించే పాత్ర గురించి చాలా మందికి తెలియదు . చంద్ర నమస్కారం ద్వారా చంద్రుని శక్తిని ప్రసారం చేయడంలో సాయం చేస్తుంది. ఇది చల్లని, విశ్రాంతి, సృజనాత్మక లక్షణాలను కలిగి ఉంటుంది. చంద్ర నమస్కార్ చేయడం ద్వారా వెన్నెముక, హామ్ స్ట్రింగ్స్, కాళ్ల వెనుక భాగాలు, చేయి, వీపు, కడుపు కండరాలను బలపరుస్తుంది. అన్ని ఇతర యోగా అభ్యాసాల మాదిరిగానే మీరు చంద్ర నమస్కార్‌ను సరైన పర్యవేక్షణ, మార్గదర్శకత్వంలో నేర్చుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా చంద్రనమస్కారాల ద్వారా వేసవిలో శరీరానికి కలిగే వేడి సమస్య నుంచి రక్షణ పొందవచ్చని సూచిస్తున్నారు. చంద్ర నమస్కారం మన శరీర ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది సుదీర్ఘ శ్వాస విధానాలతో నెమ్మదిగా, స్పృహతో ఏడు రౌండ్లు ప్రాక్టీస్ చేయవచ్చు. యోగా ప్రవాహం అన్ని కండరాల సమూహాలను సాగదీస్తుంది. అలాగే బలపరుస్తుంది. ముఖ్యంగా వశ్యతకు సహాయపడుతుంది. శ్వాసకోశ, ప్రసరణ, జీర్ణ వ్యవస్థల పనితీరును పెంచుతుంది.

**ఊర్ధ్వ హస్తాసనం:** మీ కళ్ళు తెరిచి, ఊపిరి పీల్చుకోవాలి. అనంతరం మీ చేతులను బయటికి, పైకి చాచాలి. ఆకాశానికి చూపుడు వేళ్లతో మీ వేళ్లను ఇంటర్లేస్ చేయాలి.

**చంద్రవంక భంగిమ:** ఊపిరి వదులుతూ మీ కుడి వైపుకు వంగి, ఎడమ వైపు నుంచి బయటి ఎడమ పాదం నుంచి చూపుడు వేళ్ల చిట్కాల వరకు పొడవుగా విస్తరించాలి. మీ దిగువ వీపును రక్షించడానికి మీ దిగువ బొడ్డు లోపలికి, పైకి విస్తరించి ఉంచాలి. అనంతరం ఊపిరి పీల్చుకోంకుని ఎడమ వైపునకు వంగాలి.

**దేవత భంగిమ:** ఊపిరి వదులుతూ, కాలి వేళ్లను కొద్దిగా పైకి చూపిస్తూ, వెడల్పుగా చతికిలబడినట్లుగా పాదాలను వేరుగా ఉంచండి. మోకాళ్లను మృదువుగా చేసి, చతికిలబడి, వాటిని చీలమండలకు అనుగుణం గా ఉంచండి. మీ వీపును నిటారుగా ఉంచండి. అంజలి ముద్రలో వేళ్లు (బొటనవేలు చూపుడు వేలు తాకడం) చేతులు మోచేతుల వద్ద 90 డిగ్రీల కోణంలో వంగి ఉంటాయి

**త్రికోనాసనం:** నిటారుగా నుంచొని రెండు పాదాలను కుడివైపుకు తిప్పండి, చేతులు చాచి నేలకి సమాంతరంగా ఉంచాలి. అనంతరం ఊపిరి పీల్చుకోవాలి. కుడి కాలు మీద పొడవుగా చేరుకోవాలి. కుడి చేతిని చీలమండ లేదా షిన్‌కు తగ్గించి ఎడమ చేతిని ఆకాశం వైపు చాపాలా. అనంతరం శ్వాస పీల్చుకుని ఛాతీని పైకి తిప్పితే దాన్ని త్రికోనాసనం అంటారు.

**పార్శ్వోటోనాసనం:** ముందుగా ఊపిరి పీల్చుకుని కుడి చేతితో కుడి పాదాన్ని ఫ్రేమ్ చేయడానికి మీ ఎడమ చేతిని కిందికి తీసుకుని వెనుక పాదాన్ని మరింత ముందుకు తిప్పాలి. మీ కుడి కాలుపై మడవడానికి రెండు తుంటిని ముందుకు తిప్పాలి.

**స్కందాసనం:** శ్వాస వదులుతూ, రెండు చేతులను మీ కుడి పాదం బొటనవేలు వైపునకు నేలపైకి తీసుకురావాలి. కుడి పాదం బంతిని లోపలికి తిప్పి మీ శరీరాన్ని చాప ముందు వైపునకు తిప్పాలి. ఎడమ కాలు చాపి కాలి పైకప్పుకు చూపాలి. మిమ్మల్ని మీరు బ్యాలెన్స్ చేసుకుని అంజులి ముద్రలో మీ చేతులను ఒకచోట చేర్చాలి. లేకపోతే మీ చేతులను నేలపై ఉంచండి.

## నెయ్యి తింటే బరువు పెరుగుతారా? తగ్గుతారా?



నెయ్యి తింటే బరువు పెరుగుతారనేది అపోహ మాత్రమే. నిజానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గుతారు. అయితే రోజుకు ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్‌ల నెయ్యిని మాత్రమే తీసుకోవాలి.

నెయ్యిలోని కొవ్వు పదార్థాలు మనకు మేలు చేస్తాయి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

నెయ్యిని రోజూ తీసుకుంటే అల్సర్, జీర్ణ సమస్యల నుంచి ఉపశమం దక్కుతుంది. గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. ఉదయం పరిగడుపున నెయ్యి తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ శు భ్రమవుతుంది. మలబద్దకం సమస్య ఉండదు.

ఆకలి మందగించిన వారు ఉదయాన్నే పరిగడుపున నెయ్యి తినడం వల్ల ఆకలి బాగా పెరుగుతుంది.

నెయ్యి రోజూ ఆహారంలో తీసుకోవడం వల్ల చర్మం కాంతివంతమవుతుంది. వెంట్రుకలు ఆరోగ్యంగా ఉంటాయి.

# కోరుకొండ సైనిక్ స్కూల్లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం



**విజయనగరం:** కోరుకొండ సైనిక్ స్కూల్లో మే 25 నుంచి జూన్ 3 వరకు నిర్వహిస్తున్న ఎ.టి. సి -4 ఎన్. సి. సి క్యాంపు లో మూడవ రోజులో భాగంగా2 గర్ల్స్ బి ఎన్ సి సి విజయనగరం వారి ఆధ్వర్యంలో ఈరోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విజయనగరం వారిచే స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 20 మంది రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు

ఈ కార్యక్రమంలో క్యాంపు కమాన్డెంట్ కల్నల్ ఏ.కే. నౌటియల్ డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ కెప్టెన్ ఎమ్.సత్యవేణి, సుబేదార్ మేజర్ రామ్ దత్, సుబేదార్ మేజర్ డి.ఎస్.బౌడేల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి ఎం రాము సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో చిన్నారులకు ఇంగ్లీషు రాయడంలో ప్రత్యేక శిక్షణ

**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** నేర్చుకునే ప్రక్రియలో ముఖ్యంగా వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం, LSRW చాలా ముఖ్యమైనవి. వాటిలో రాయడం వలన విద్యార్థులు వారి భావాలను వ్రాత ద్వారా వ్యక్తీకరించడమే కాక పరీక్షల్లో మంచి మార్కులను పొందగలుగుతారు. 9 గీతలు నేర్పుటవలన ఇంగ్లీష్ దస్తూరిని మార్చగలము అటువంటి దస్తూరి నైపుణ్యాన్ని విశ్రాంత ఉపాధ్యాయుడు జిల్లాలో కాలిగ్రఫీ టీచరుగా సిసిఆర్టి ప్రసాద్ గా గుర్తింపు పొందిన కె వి ఎస్ ఎస్ ప్రసాదు పిఠాపురం నందు గత 15 సంవత్సరాలు నుండి వేసవి సెలవుల్లో తన ఇంటి వద్ద చిన్నారులకు ఇంగ్లీషు రాయడంలో ప్రత్యేక శిక్షణ కల్పించి వారివ్రాతలో మార్పు తీసుకుని వచ్చి చిన్నారుల్లో విశ్వాసాన్ని పెంపొందింప చేస్తున్నారు. ఇంత వరకు సుమారు 700 మంది చిన్నారులకు శిక్షణ ఇచ్చి వారి దస్తూరిని మార్చగలిగినట్లు ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాస్టారు మాట్లాడుతూ పది రోజుల్లో ఎవరి దస్తూరినైనా సరే మార్చగలుగుతానని దాని కొరకే ముందుగా తొమ్మిది గీతలు(స్ట్రోక్స్) గీయుట తర్ఫీదు ఇచ్చి వాటి ద్వారా ఆల్ఫాబెట్స్ వ్రాయుట నేర్పిటజరగుతుందని తరువాత అక్షరాలు కలుపుట ద్వారా పదాలు, వాక్యాలు. రాయగలుగుతారని తెలియజేశారు ఈ స్ట్రోక్స్ వల్ల ఏ వ్రాత కావాలంటే ఆ రాతను మార్చుకోగలరని, కర్సివ్ కమ్ కాలిగ్రఫీగా మార్చుకోగలరని తెలియజేశారు. ముఖ్యంగా నేటి విద్యా వ్యవస్థలో పిల్లవాడికి ఏది అనువుగా ఉంటే ఆ రాతనుకొనసాగించాలని కానీ నేడు కొన్ని ప్రైవేటువిద్యాసంస్థలు రకరకాలుగా పిల్లల చేత ప్రయోగాలు చేయించి మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని తెలియజేశారు. వాస్తవానికి ప్రింటెడ్ నమూనా క్యాపిటల్ లెటర్స్ స్మాల్ లెటర్స్ ద్వారా విద్యార్థులలో రాత నైపుణ్యాలను అభివృద్ధిచేయగలమని .అదేవిధానాన్ని కొనసాగిస్తూ వాటిలో మార్పులు తీసుకొచ్చి కాలిగ్రఫీ స్ట్రోక్స్ ద్వారా కలిపిరాతను నేర్పిట జరుగుతున్నదని దీని ద్వారా అందమైన దస్తూరిని ఎవరైనా రాయగలరని తెలియజేశారు. ప్రతి సంవత్సరం. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా వేసవి సెలవుల్లో పది నుండి 15 రోజులు ప్రత్యేక శిక్షణ కల్పించి వారిలో మార్పును చూపి తల్లిదండ్రుల,చిన్నారుల మన్ననలు పొందుట చాలా ఆనందాన్ని కలిగిస్తుందని. పదవి విరమణ పొందిన గత సంవత్సరం నుండి కూడా ఇదే వరవడినే కొనసాగిస్తున్నానని దీనికి నా శ్రీమతి స్నేహితుల సహకారం ఉండటంవల్ల ఈ శిక్షణ తరగతులు జయప్రదం చేయగలుగుతున్నానని తెలియజేశారు. ప్రసాద్ మాస్టారు జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో , జిల్లా స్థాయిలో అనేక అవార్డులు పొందడమే కాక దస్తూరి నందు కూడా ఇండియా బుక్ ఆఫ్ రికార్డు నందు స్థానం పొందారు. విద్యనుదాచుకోకు పదిమందికి పంచు మరింత రానిస్తుంది అన్న గాంధీమహాత్మునిసూక్తినీ అనుకరిస్తూ జిల్లాలో జరిగే వేసవి శిక్షణ తరగతుల్లో కూడా పాల్గొని మంచి దస్తూరి రాయటానికి సలభమైన చిట్కాలు తెలియజేస్తూన్నారు. జిల్లాలో జరిగే విద్యాపరమైన పలు కార్యక్రమాల్లో పాల్గొని సుమారు 70 వేలకు పైగా సర్టిఫికెట్స్ రాసి ఉపాధ్యాయులలో కాలిగ్రఫీ ప్రసాద్ గా గుర్తింపు పొందారు. విశ్రాంత ఉపాధ్యా యుడిగా కూడా తన సేవలనుఅందిస్తున్నారు. వేసవిలో ఏర్పాటు చేసిన శిక్షణ మూల్యాంకన కార్యక్రమంలో విద్యార్థులు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులుపాల్గొని ప్రసాద్ మాస్టారు సేవలను కొనియాడారు. విద్యార్థులు తల్లిదండ్రులు ప్రసాద్ మాస్టారునీ వారి శ్రీమతి యామిని ప్రసాద్ నీ ఘనంగా సత్కరించారు.



# కంచర్లను ఘనంగా సన్మానించిన కళాకారుల సంఘం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ అనుబంధ సంస్థ విశాఖ రత్న అకాడమీ అధ్యక్షులు బి ఎ. భాస్కర్ రావు ఆధ్వర్యంలో శ్రీ నటసార్వభౌమ నట విశ్వవిఖ్యాత నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రజా బంధువు ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుత్ రావు నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాలు సంవత్సరం కాలం పాటు జరుపుటకు ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు అందించారు. విశాఖ కళాకారులు కంచర్ల అచ్యుతరావు ని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ మా ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ సినీ కార్మికులకు విశాఖ కళాకారులకు పేద ప్రజలకు ఎల్లప్పుడూ మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహక సహకారాలు అందిస్తామని అన్నారు. తన కుమారుడు హీరోగా నటిస్తున్న కంచర్ల సినిమాపై వచ్చిన ఆదాయాన్ని మొత్తంలో 15 లక్షల రూపాయలు విశాఖ పేద కళాకారులకు అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో దాసరి నారాయణరావు కల్చర్ అకాడమీ అధ్యక్షులు బి. ఎ. భాస్కర్ రావు మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, విశాఖ ప్రింట్ అండ్ మీడియా సెక్రెటరీ నాగరాజు పట్నాయక్, కంచర్ల మూవీ డైరెక్టర్ యాద కుమార్, విశాఖ కళాకారుల సంఘం ప్రెసిడెంట్ జనార్దన్, వివిధ రకాల సినిమాకు సంబంధించిన కళాకారులు ఉపకార చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సుధీర్ నాగరాజు, భాస్కర్, ధనరాజ్, శరత్ కుమార్, రాము, నాని పాల్గొన్నారు.

# పేదవాడికి అండగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో పేదవాడికి జగన్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక 82 వ వార్డులోని పాత కరెంట్ ఆఫీస్ వీధి, టెలిఫోన్ ఎక్స్చేంజి వీధి, జీవి కోటేశ్వరరావు వీధి, . శ్రీధర్ లాడ్జి ప్రాంతాల్లో తాల్లో ఆదివారం వైసీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు జానకిరామరాజు, వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత నేతృత్వంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అడుగడుగునా ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు పట్టారు. వైసీపీ శ్రేణులు పూల వర్షం కురిపించారు. తమ అభిమానాన్ని చాటుకున్నారు. మంత్రి అమర్నాథ్ గడపగడపకు వెళ్లి ప్రభుత్వ లబ్ది పత్రాలు పంపిణీ చేశారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని కాలువలపై పలకలు వేయాలని స్థానికులు కోరారు. బర్మా కాలనీ లోని విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని అక్కడి ప్రజలు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకురాగా సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు 2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న విద్యా కానుక కిట్స్ ను ఆదివారం మంత్రి అమర్నాథ్ పరిశీలించారు. ప్రభుత్వం అందజేయనున్న ఈ విద్యా కానుక కిట్స్ ను అనకాపల్లి మండల విద్యాశాఖ అధికారి దివాకర్ మంత్రికి చూపించారు. వాటిని పరిశీలించిన ఆయన నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్ నాథ్ మాట్లాడుతూ విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, వైసిపి నాయకులు డాక్టర్ జి రమ్మూర్తి, పలక సత్యనారాయణ కోన ఉమా వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# జగనన్నకు చెప్పుదాం వినతులు వెరిఫై చేసి సమాధానాలు ఇవ్వాలి



**విజయనగరం:** సోమవారం నిర్వహించే జగనన్నకు చెపుదాం. స్పందన కు జేకేసి కి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. దరఖాస్తులు పూర్తిగా వెరిఫై చేసిన తర్వాతనే సమాధానాలు ఇవ్వాలని అన్నారు. పరిష్కరించ గలిగేవి కూడా పరిష్కరించని వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రీ ఓపెన్ అయిన వాటికి హై ప్రయారిటీ ఇవ్వాలని, అన్నారు. ఆన్లైన్ లో వారం అయినా ఇంకా అధికారి చూడని దరఖాస్తులు కనపడుతున్నాయని, ప్రతి రోజు లాగిన్ లో చూడాలని అన్నారు. హౌసింగ్, పశు సంవర్ధక శాఖ, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖలకు చెందిన వినతులు అసంతృప్తి లో ఉన్నాయని, వాటికి గల కారణాలను ఆరా తీశారు. ప్రతి వారం గత వారం అందిన దరఖాస్తుల పై సమీక్షించడం జరుగుతుందని, గడువు లోగా పరిష్కారం కావడం తో పాటు సంతృప్తి శాతం పెరగడం కూడా ముఖ్యమని భావించాలన్నారు.

సోమవారం స్పందన వినతులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి జే.సి మయూర్ అశోక్, సహాయ కలెక్టర్, త్రివినాగ్, ఆర్.డి.ఓ సూర్యకళ, డి.ఆర్.ఓ గణపతిరావు, డిప్యూటీ కలెక్టర్లు పద్మలత, సుదర్శన దొర, సూర్యనారాయణ తదితరులు స్వీకరించారు. మున్సిపల్ శాఖ కు 5, హౌసింగ్ కు 7, గ్రామ వార్డ్ సచివాలయ శాఖకు 9,డి.ఆర్.డి.ఎ కు 11, అందగా అత్యధికంగా రెవిన్యూ శాఖకు 140 వినతులు అందాయి. మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి అందాయి.

# స్పందనకు 310 అర్జీలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరు కార్యాలయం స్పందన సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కృతికాశుక్లా.. జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, ఇన్ఛార్జ్ డీఆర్వో, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, జెడ్పీ సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణబీ బీసీ, ఎస్సీ కార్పొరేషన్ల ఈడీలు ఎస్.వీ.ఎస్. సుబ్బలక్ష్మి, డీఎస్ సునీతలతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 310 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందనలో దరఖాస్తు చేసుకున్న అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంచే విధంగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తప్పనిసరిగా గడువులోపు సమస్య పరిష్కారం అయ్యే విధంగా అధికారులు ప్రత్యేక కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్‌గా రాము చౌహాన్ బాధ్యతలు స్వీకరణ



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పిఠాపురం భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి పిఠాపురం శాఖ బ్రాంచ్ మేనేజర్ గా ఎస్. రాము చౌహన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు బ్రాంచ్ మేనేజర్ గా పనిచేసిన వి. శ్రీనివాస్ బదిలీపై కత్తిపూడి సాటిలైట్ ఆఫీస్ కి వెళ్లారు. రాము చౌహన్ తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు నుండి బదిలీల్లో భాగంగా పిఠాపురం బ్రాంచ్ మేనేజర్ గా బాధ్యతలు తీసుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాము చౌహాన్ ను మర్యాదపూర్వకంగా ఏజెంట్స్ అసోసియేషన్ రాజమండ్రి డివిజన్ కౌన్సిల్ అధ్యక్షులు రావుల మాధవరావు, పిఠాపురం బ్రాంచ్ ఏజెంట్స్ అసోసియేషన్ సెక్రటరీ లోకా రెడ్డి రామకృష్ణ ,చెల్లూరు ప్రసాదరావు ,చింతా అప్పారావు ,ఉడతా రామచంద్రరావు ,కేషన కుర్తి శేఖర్,ఎస్ గోవిందరాజులు, కే కృష్ణ ,క్లియా టీం లీడర్లు బిఎస్ ప్రకాష్ రావు, కోన వెంకట లోవరాజు , కొత్త రాంబాబు, బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ ఇనిల్ కుమార్, స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నిడి ఏడుకొండలు, రామరాజు, డెవలప్మెంట్ ఆఫీసర్లు, ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు తదితరులు స్వాగతం పలుకుతూ పుష్ప గుచ్చాలు అందజేశారు.

# పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జూన్ నెలలో జరగబోవు పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు గావించాలని జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహణపై జాయింట్ కలెక్టర్ తమ ఛాంబర్ లో సంబంధిత అధికారులుతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నెల 2 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలుకు విశాఖ జిల్లాలో మొత్తం 24 సెంటర్ల నందు 5981 మంది విద్యార్థులు హాజరు అవుతారని తెలిపారు. ఉదయం 9.30 నుంచి 12:45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష జరుగు ఒక గంట ముందుగా మాత్రమే పరీక్షా కేంద్రం తెరవ పడుతుందని , అనంతరం పరీక్ష ప్రారంభమగు 10 నిమిషాలకు ముందు వరకు మాత్రమే అభ్యర్థులకు పరీక్షా కేంద్రం లోనికి ప్రవేశ అనుమతి ఉంటుందని అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, డిజిటల్ పరికరాలు వంటివి అనుమతించ బడవన్నారు. ప్రతి ఒక్కరిని విధిగా తనిఖీ చేసి పరీక్ష హాల్లోకి అనుమతించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, డి ఈ ఓ కు ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలు జరుగు పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కాపీ సెంటర్లు మూసివేయాలని అన్నారు. మంచినీరు సదుపాయం ఏర్పాటు చేయాలని జీవియంసి అధికారులకు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను, విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని ఎపిఈపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో శ్రీనివాసమూర్తి, విద్యుత్, ఆర్టీసీ, జీవీఎంసీ,పోలీస్ , రెవిన్యూ , పోస్టల్, ఖజానా శాఖ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

## ప్రభుత్వ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అనకాపల్లి తాలూకా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక నెహ్రూ జంక్షన్ వద్ద ఎంప్లాయిస్ రిలేనిరాహార దీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్.కె బాబురావు ఐ శ్రీనివాస్ ఏ నాగేశ్వరరావు ఆర్విఎస్ అప్పారావు బి త్రిమూర్తులు కేవీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు పార్టీ జిల్లా నాయకులు బాబురావు ఉమామహేశ్వరరావు శిబిరం సందర్శించారు. సీపీఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలని, రిటైర్మెంట్ అయినా ఉద్యోగస్తులకు రిటైర్మెంట్ రోజున అన్ని ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయాలని తదితర అంశాలపై ఆందోళన చేపట్టారు. యూనియన్ నాయకులు ఎస్ వెంకట్రావు నాయుడు వీరికి నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింప చేశారు.

## స్పందనకు 178 దరఖాస్తులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్పందన దరఖాస్తులు రీ ఓపెన్ కాకుండా సమస్యకు నాణ్యమైన పరిష్కారం జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో సోమవారం స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అందిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి స్మరణ్ రాజ్, , జిల్లా రెవెన్యూ అధికారి వెంకట రమణ పరిశీలించి వాటి పరిష్కారానికి సంబధి%శీ%త అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నాదని , కావున స్పందన దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు ఎటువంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దన్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 178 దరఖాస్తులు అందాయని జిల్లా రెవెన్యూ అధికారి చెప్పారు.

# ఎస్.ఎస్.సి., సప్లిమెంటరీ పరీక్షలకు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతో నిఘా

## పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జూన్, 2వ తేదీ నుండి జిల్లాలో జరగనున్న ఎస్.ఎస్.సి., సప్లిమెంటరీ పరీక్షలలో ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. వెబ్ ఎక్స్ ద్వారా ఎస్.ఎస్.సి., సప్లిమెంటరీ పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఎస్.సి., సప్లిమెంటరీ పరీక్షలు జూన్, 2వ తేదీ నుండి 10వ తేదీ వరకు జిల్లాలోని 21 పరీక్షా కేంద్రాలలో జరుగుతాయన్నారు. సప్లిమెంటరీ పరీక్షలకు 12 వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. పరీక్షల్లో ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా ఉండేందుకు పటిష్టమైన నిఘా ఏర్పాట్లు చేయడమైనది, వివిధ శాఖల అధికారులతో ఫ్లైయింగ్ స్క్వాడ్ లు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా సెంటర్ లోనికి మొబైల్ ఫోన్ ను ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించ వద్దన్నారు. పరీక్షలు జరిగే సమయాలలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. పరీక్ష హాలులో విద్యార్థులు పరీక్ష రాసేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. పరీక్ష హాలులో ట్యూబ్ లైట్స్, ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం, తదితర సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలోను, పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలనీ పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రాల పరిధిలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఏ పి ఈ పీ డి సి ఎల్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు గంట ముందుగా చేరుకునే విధంగా బస్సులు ఏర్పాటుచేయాలని ఆర్టీసీ అధికారులు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, వేసవి దృష్ట్యా పరీక్షా కేంద్రాలు వద్ద ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, సీజనల్ వ్యాధులకు సంబంధించిన ఔషదాలు వైద్య కేంద్రాలలో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ , రవాణా శాఖాధికారి వీర్రాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# "స్పందన" కార్యక్రమానికి 39 ఫిర్యాదులు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణఆదేశాలు జారీ చేశారు."స్పందన" ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించిన ఎస్పీ మురళీకృష్ణ అన్నారునేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 39 ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఫిర్యాదు దారులు

సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ బి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

## లింగనిర్ధారణ చేసి గర్భస్రావాలు.. 18 మంది అరెస్టు



**వరంగల్:** లింగనిర్ధరణ ద్వారా గర్భస్రావాలు చేస్తున్న 18 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట కేంద్రంగా జరుగుతున్న ఈ వ్యవహారంపై సీపీ రంగనాథ్ వివరాలను వెల్లడించారు. నిందితుల నుంచి 18 సెల్‌ఫోన్లు, రూ.73వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీపీ తెలిపారు.

"నర్సంపేట కేంద్రంగా పెద్ద ఎత్తున లింగనిర్ధరణ పరీక్షల దందా సాగుతోంది. లోటస్ ఆస్పత్రి యజమాని, వైద్యులను అరెస్టు చేశాం. స్కానింగ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నాం. ఆయుర్వేద వైద్యులు కూడా గర్భస్రావాలు చేస్తున్నారు. బాధ్యులైన వైద్యులు, సిబ్బంది అందరినీ పట్టుకున్నాం. ఈ విషయంపై వైద్యశాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తాం" అని సీపీ రంగనాథ్ చెప్పారు.

నర్సంపేటకు చెందిన ప్రముఖ మహిళా వైద్యురాలు, నెక్కొండకు చెందిన ఒక వైద్యుడితోపాటు స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు, ఏజెంట్లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ విచారణలో పలు విషయాలు వెలుగు చూశాయి. నర్సంపేట, నెక్కొండ, హనుమకొండ, వరంగల్ తదితర ప్రాంతాల్లో గర్భస్రావాలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఒక్కొక్కరి నుంచి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంతాల నుంచి గర్భిణులను లింగనిర్ధరణ పరీక్షల కోసం నగరానికి తీసుకొస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. సుమారు 200 మందికి అబార్షన్లు చేయించి ఉంటారని.. ఈ మేరకు విచారణలో వెల్లడైందని తెలిపారు.

## షింగిల్స్‌పై అవగాహన మరియు నివారణ కోసం జిఎస్‌కెతో చేతులు కలిపిన అమితాబ్ బచ్చన్

**ఇండియా, (విశాఖ సమాచారమ్):** జిఎస్‌కె ఈరోజు షింగిల్స్ గురించి అవగాహన పెంచడానికి ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్‌తో చేతులు కలిపినట్టు ప్రకటించింది, 50 ఏళ్ళ పైబడిన ప్రతి ముగ్గురిలో ఒకరిని ప్రభావితం చేసే బాధాకరమైన పరిస్థితి షింగిల్స్ %శిఱరి.

ఈ ప్రచార చిత్రం షింగిల్స్ వల్ల కలిగే బాధాకరమైన నొప్పిని మరియు దానితో బాధ పడే వ్యక్తులపై అది చూపే ప్రభావాన్ని చూపుతుంది. టీకా ద్వారా ఈ నొప్పి నుండి పెద్దలను రక్షించడం సాధ్యమవుతుందనే ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇది ఇస్తుంది.

ఈ భాగస్వామ్యం గురించి, శ్రీ అమితాబ్ బచ్చన్ మాట్లాడుతూ , "షింగిల్స్ బాధాకరమైనది. సీనియర్ సిటిజన్ల పై ఇది తీవ్ర ప్రభావం చూపటం తో పాటుగా వారికి ప్రతికూలంగానూ నిలుస్తుందని తెలుసు. షింగిల్స్ తో పోరాటం లో భాగంగా, నివారణ కోసం, సీనియర్ సిటిజన్‌లు వారి వైద్యులతో మాట్లాడవలసిందిగా నేను సిఫార్సు చేస్తున్నాను" అని అన్నారు.

చికెన్‌పాక్స్‌కు కారణమయ్యే ఏదైతే వైరస్ ఉందో, దాని వల్లనే షింగిల్స్ వస్తుంది. ఒక వ్యక్తి దాని నుండి కోలుకున్న తర్వాత వైరస్ శరీరంలో క్రియారహితంగా ఉంటుంది. శరీరం యొక్క రోగనిరోధక శక్తి బలహీనపడినప్పుడు, అది షింగిల్స్‌కు కారణమవుతుంది. 50 సంవత్సరాల వయస్సులో 90% కంటే ఎక్కువ మంది భారతీయుల శరీరంలో ఈ వైరస్ ఉంది మరియు షింగిల్స్%శిఱఱరి% బారిన పడే అవకాశం ఉంది.

జిఎస్‌కె మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రష్మీ హెగ్డే మాట్లాడుతూ, "అమితాబ్ బచ్చన్ ఇంతకు ముందు అనేక వ్యాధులు మరియు టీకాలపై అవగాహన ప్రచారాలకు ప్రచార చిత్రం గా ఉన్నారు మరియు అతని మద్దతు ఈ వ్యాధులను నివారించడానికి అవసరమైన చర్యలను తీసుకునేలా ప్రజలను ప్రేరేపించింది. నేడు, భారతదేశంలో సీనియర్ సిటిజెన్ జనాభా పెరుగుతోంది మరియు వారి జీవన నాణ్యతను ప్రభావితం చేసే షింగిల్స్ వంటి వ్యాధుల గురించి మనం వారికి అవగాహన కల్పించాలి.

## జూన్ నెలలో పుట్టిన వారు అదృష్టవంతులు, జ్యోతిష్యం ప్రకారం వారి స్వభావం ఎలా ఉంటుంది ?

జూన్‌లో జన్మించిన వ్యక్తుల వ్యక్తిత్వం: జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, ఏ వ్యక్తి పుట్టిన తేదీ, సంవత్సరం మరియు నెల అతని జీవితానికి సంబంధించినది. అంటే, ఒక వ్యక్తి పుట్టిన తేదీ ఆధారంగా, వాకి స్వభావం, లక్షణాలు, లోపాలు, భవిష్యత్తు మరియు జీవన పరిస్థితులు మొదలైనవాటిని నిర్ధారించవచ్చు. మరో రెండు రోజుల్లో జూన్ నెల ప్రారంభమౌతుంది. అటువంటి పరిస్థితిలో, ఈ రోజు మనం జ్యోతిష్యం ప్రకారం, సంవత్సరంలో ఆరవ నెల అంటే జూన్‌లో జన్మించిన వారి స్వభావం మరియు భవిష్యత్తు ఏమిటో తెలుసుకుందాం...

స్వతహాగా మర్యాదగా ఉంటారు

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, జూన్ నెలలో పుట్టిన వారి ప్రత్యేకత ఏమిటంటే, వారి స్వభావం చాలా నిరాడంబరంగా ఉంటుంది. వారి దయ మరియు వినయపూర్వకమైన స్వభావం కారణంగా, జూన్‌లో జన్మించిన వ్యక్తులు అవసరమైన వారికి సహాయం చేయకుండా ఎప్పుడూ వెనుకడుగు వేయరు. అలాగే, ఈ వ్యక్తులు వారి స్నేహశీలియైన స్వభావంతో అందరినీ త్వరగా ఆకట్టుకుంటారు.

జూన్‌లో పుట్టిన వారు ఊహాత్మకంగా ఉంటారు

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, జూన్‌లో జన్మించిన వ్యక్తులు చాలా ఊహాత్మకంగా ఉంటారు. ఈ నెలలో పుట్టిన వారి మదిలో ఎన్నో రకాల ఉత్తేజకరమైన ఆలోచనలు మెదులుతూనే ఉంటాయి. ఇంతమంది పగటిపూట కూడా కలలు కంటారు. అంటే అన్ని వేళలా వారు ఏదో ఒకటి ఊహించుకుంటూ ఉంటారు.

ప్రకటన మూడీగా ఉంటారు

అలాగే జూన్ నెలలో పుట్టిన వాళ్ల మూడ్ ఎప్పుడొస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. నవ్వుతూ, జోకులు వేస్తూ, ఈ వ్యక్తులు ఒక్క క్షణంలో హఠాత్తుగా కోపం తెచ్చుకుంటారు. అయితే, ఈ వ్యక్తులు తమ భావోద్వేగాలను నియంత్రించుకోవడానికి కూడా తీవ్రంగా ప్రయత్నిస్తారు.

జూన్లో జన్మించిన వ్యక్తుల ప్రేమ జీవితం

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, జూన్ నెలలో పుట్టిన వారు త్వరగా ప్రేమలో పడతారు, కానీ వారు తమ ప్రేమను త్వరగా వ్యక్తం చేయలేరు. వీరిలో ఎవరినైనా మోసం చేసే ధోరణి చాలా తక్కువగా ఉండటం వీరి ప్రత్యేకత. ఈ నెలలో పుట్టిన వారు రొమాన్స్ పరంగా కూడా నెంబర్ వన్ గా ఉంటారు.

ప్రకటన కళాభిమానులు

జూన్లో జన్మించిన వ్యక్తులు కళా ప్రేమికులు మరియు కళ యొక్క వ్యసనపరులు. జ్యోతిష్యం ప్రకారం వీరికి గానం, నృత్యం, క్రీడలు వంటి ప్రతిభ ఉంటుంది. అలాగే, ఈ వ్యక్తులు సంభాషణలో నిపుణులు. వారు ఇతరులను సంతోషంగా ఉంచడానికి ఇష్టపడతారు.

మంచి వ్యక్తిత్వం

వారు చాలా మంచి వ్యక్తిత్వాన్ని కలిగి ఉంటారు మరియు అనేక పరిశ్రమల గురించి అవగాహన కలిగి ఉంటారు. వారి వ్యక్తిత్వం కారణంగా వారు చుట్టుపక్కల ప్రజలలో బాగా ప్రాచుర్యం పొందారు. విద్య, క్రీడలు, గానం మరియు నృత్యం మొదలైన అనేక విషయాలలో వారు చాలా ప్రావీణ్యం కలిగి ఉన్నారు. ఇతరులకు వండి తినిపించడం అంటే చాలా ఇష్టం. ఈ లక్షణాల కారణంగా, ప్రజలు వాటి పట్ల ఆకర్షితులవుతారు.

చాలా సూక్ష్మంగా ఉంటారు

వారిలో కొత్త ఆలోచనలు అందుబాటులో ఉన్నాయి. దాదాపు ప్రతి సమస్యపై అభిప్రాయాలు చెప్పగల సామర్థ్యం వారికి ఉంది. వారు ప్రవర్తనలో చాలా సూక్ష్మంగా ఉంటారు మరియు ఎల్లప్పుడూ ఉత్తమమైన వాటిని కోరుకుంటారు, ఇది ఎల్లప్పుడూ సాధ్యం కాదు.

ఫ్యాషన్

ఈ నెలలో జన్మించిన వారు తమ బాహ్య రూపాన్ని చాలా జాగ్రత్తగా చూసుకుంటారు. వారు తమ బట్టలు, బూట్ల గురించి చాలా ప్రత్యేకంగా ఉంటారు. అంతేకాకుండా, అతను తన ఇమేజ్ గురించి స్పృహతో ఉన్నాడు.

కలల భూమిలో

పగటిపూట కూడా కలలు కంటారు. తమ కెరీర్, ఫ్యామిలీ లైఫ్ పర్ఫెక్ట్ గా ఉండాలని ఎప్పుడూ కోరుకుంటారు. కొన్నిసార్లు వారు వాస్తవికత నుండి పారిపోతారు.

స్నేహంపై నమ్మకం

స్నేహాన్ని ఎలా కొనసాగించాలో వారికి తెలుసు. వారు ఎవరితోనూ సులభంగా శత్రువులుగా మారరు, కానీ అందరితో స్నేహంగా ఉండటాన్ని ఎక్కువగా నమ్ముతారు. వారు చాలా త్వరగా స్నేహితులను చేసుకుంటారు.

భావోద్వేగ:ఈ నెలలో పుట్టిన వారు చాలా త్వరగా భావోద్వేగానికి గురవుతారు. కానీ వారు తమ భావాలను ముఖాముఖిగా వ్యక్తం చేయరు. తన వ్యక్తిత్వంలోని ఈ భావోద్వేగ భాగాన్ని దాచడానికి ఇష్టపడతాడు.తన స్వంత నిబంధనల ప్రకారం పనులు చేయడానికి ఇష్టపడతారు.

ఈ వ్యక్తులు ఎల్లప్పుడూ తమ స్వంత మార్గంలో పనులు చేయడానికి ఇష్టపడతారు. వారు ఆశించిన విధంగా ఏదైనా జరగనప్పుడు వారు ఇష్టపడరు. దీని వెనుక ఒక కారణం కావచ్చు, వారికి ఏది మంచి లేదా చెడు అని వారికి తెలుసు. కాబట్టి, వారు తమ స్వంత మార్గంలో ప్రతిదీ చేయడానికి ఇష్టపడతారు.

## భారతీయ మాతృమూర్తులను శక్తివంతం చేయడంలో భాగంగా, ది లాంచ్ ఆఫ్ మదర్ ఇండియా ప్రోగ్రామ్ ను ప్రారంభించడమైనది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 14న మదర్స్ డే సందర్భంగా దుబాయ్‌లోని ప్రతిష్టాత్మక అర్మానీ హోటల్, బుర్జ్ ఖలీఫాలో మదర్ ఇండియా ప్రోగ్రాం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. భారతదేశం, UAE, సౌదీ అరేబియా, యునైటెడ్ కింగ్‌డమ్ మరియు జపాన్‌ల నుండి ఇతర వ్యాపారవేత్తలు మరియు ప్రతినిధులలో శ్రీమతి సబిహా షేక్, లలిత్ రాజ్ పండిట్, సలేహ్ ష్వాల్ అల్ యామి మరియు %వీతీ%. డాన్ లుండ్‌క్విస్ట్‌లతో సహా గౌరవప్రదమైన ప్రతినిధులు హాజరైన ఈ కార్యక్రమం అద్భుతమైన విజయాన్ని సాధించింది. వారు ఈ కార్యక్రమానికి రావడం దీని ప్రాముఖ్యతను మరింత పెంచింది మరియు మదర్ ఇండియా కార్యక్రమానికి విస్తృత మద్దతును కూడగట్టుకుంది.

వ్యవస్థాపకుడు మరియు దూరదృష్టి గల నక్కా వెంకట్ రావు మదర్ ఇండియా ప్రోగ్రామ్ వెనుక గల గొప్ప కారణాన్ని వ్యక్తం చేశారు, "ఈ ప్రోగ్రామ్ భారతదేశంలోని మాతృమూర్తులందరికీ మా నివాళి. సాధ్యమైన అన్ని విధాలుగా తల్లులను గౌరవించడం, గుర్తించడం మరియు మద్దతు ఇవ్వడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము."

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం హాజరైన వారి దృష్టిని బాగా ఆకర్షించింది, వారు మదర్ ఇండియా ప్రోగ్రామ్ యొక్క పరివర్తన సామర్థ్యాన్ని గుర్తించారు. కార్యక్రమంలో ఒక ప్రతినిధి, అబుదులాల్ అల్హాష్మీ ఇలా పేర్కొన్నాడు, "మదర్ ఇండియా ప్రోగ్రామ్ ఒక గొప్ప ప్రయత్నం, మేము మాతృమూర్తులందరి ఎనలేని కృషిని గుర్తించి, అభినందిస్తున్నాము."

ఈ కార్యక్రమం సమాజంలో తల్లుల అమూల్యమైన పాత్రలు మరియు సహకారం గురించి అవగాహన పెంచడానికి రూపొందించిన వివిధ కార్యక్రమాలను కలిగి ఉంటుంది.

# కన్న కొడుకునే అమ్మేసిన కసాయి తండ్రి

బంధాలు, అనుబంధాలు రోజురోజుకీ మృగమై పోతున్నాయి. కంటికి రెప్పలా పిల్లలు కాపాడుకోవలసిన తల్లిదండ్రులే పిల్లలను చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాలకు అప్పగిస్తున్నారు. డబ్బు కోసం ఆశపడి కడుపున పుట్టిన బిడ్డలను విక్రయిస్తున్నారు. రక్త సంబంధాలు మరచిపోయి పిల్లలను అమ్ముకుంటున్నారు. తాజాగా వరంగల్ లో అటువంటి ఘటన చోటు చేసుకుంది.

వరంగల్ లో చోటుచేసుకున్న దారుణ ఘటన వివరాల్లోకి వెళితే వరంగల్ కరీమాబాద్ కు చెందిన మసూద్ అనే వ్యక్తి 4 ఏళ్ల వయసున్న కన్నకొడుకును విక్రయించిన ఘటన చోటు చేసుకుంది. కరీమాబాద్ కు చెందిన మసూద్ చిన్న కుమారుడు అనారోగ్యంతో ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. డబ్బుల కోసం తండ్రి తన పెద్ద కుమారుడైన నాలుగు సంవత్సరాల వయసున్న అయాన్ ను పిల్లల్ని విక్రయించే ఒక గ్యాంగ్ కు అమ్మేశాడు.

ఆయనే నా హీరో- తేల్చేసిన అంబటి రాయుడు..!!ఆయనే నా హీరో- తేల్చేసిన అంబటి రాయుడు..!!

తన సోదరి ఇంటికి తీసుకు వెళుతున్నా అని భార్యకు చెప్పి పోచమ్మ మైదాన్ సెంటర్ లో ఓ పిల్లల్ని ఎత్తుకెళ్లే ముఠాకు విక్రయించాడు. కొడుకుతో వెళ్లిన భర్త ఇంటికి ఒక్కడే రావడంతో భార్య భర్తను నిలదీసింది. విషయం తెలుసుకున్న భార్య, భర్త కొడుకును అమ్మేశాడు అని గ్రహించి సోదరుడు సహాయంతో మట్టెవాడ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సదరు పిల్లవాణ్ణి విక్రయించిన ముఠాను కూడా పట్టుకుని పోలీసులు విచారణ జరుపుతున్నారు అని సమాచారం. గతంలోనూ వరంగల్ లో అనేక సందర్భాలలో ఇలాంటి ఘటనలు వెలుగులోకి వచ్చాయి. పిల్లలని విక్రయించే ముఠాలు వరంగల్ నగరంలో గుట్టు చప్పుడు కాకుండా దందా చేస్తున్నాయి. ఈ చైల్డ్ ట్రాఫికింగ్ ను అరికట్టాల్సిన అవసరం, చిన్న పిల్లల విక్రయాలను ఆపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు దిట్ట : సజ్జల



టిడిపి మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోపై ఇప్పుడు ఏపీలో దుమారం రేగింది. చంద్రబాబు మ్యానిఫెస్టోపై వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకు పడుతున్నారు. తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి చంద్రబాబు విడుదల చేసిన టిడిపి మేనిఫెస్టోపై షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. అబద్దాలు చెప్పడంలో చంద్రబాబు దిట్ట అని పేర్కొన్న సజ్జల రామకృష్ణారెడ్డి చంద్రబాబు నిద్రలో లేపినా అవే అబద్ధాలు చెబుతారు అంటూ అసహనం వ్యక్తం చేశారు.

చంద్రబాబు తన పాలనలో రాష్ట్రంలో అవినీతి, అరాచకాలలో రికార్డు సృష్టించాడని, పోతూ పోతూ రెండు లక్షల కోట్ల అప్పు చేసి పెట్టి వెళ్లాడని విమర్శలు గుప్పించారు. చంద్రబాబు నాయకుడు కాదని ఆయన మానిప్యులేటర్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పే పోటీ పెడితే చంద్రబాబుకే గిన్నిస్ రికార్డు వస్తుందని సజ్జల రామకృష్ణారెడ్డి చంద్రబాబును టార్గెట్ చేశారు.

చంద్రబాబు మాటలు కొత్త బిచ్చగాడిలా, మొదటిసారి మేకప్ వేసుకున్న నటుడిలా ఉన్నాయంటూ సెటైర్లు వేశారు. టిడిపి మేనిఫెస్టో హామీలు దరిద్రంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. తాము అమలు చేస్తున్న హామీలను కూడా చంద్రబాబు కాపీ కొట్టారని మండిపడ్డారు. జగన్ ఒక మంచి ఉద్దేశంతో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

గతంలో ఇచ్చిన హామీలను చంద్రబాబు అమలు చేయలేదని సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కనిపిస్తుందని, పద్నాలుగేళ్ల పాలనలో చంద్రబాబు ఎక్కడ గాడిదలు కాశాడని సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అవకాశం ఇచ్చినప్పుడు చంద్రబాబు చేసిన ఒక మంచి పని అయినా చెప్పుకోవడానికి ఉందా అంటూ ప్రశ్నించారు. అప్పుడు ఏమి చేయలేక పోయిన చంద్రబాబు, ఇప్పుడు ఇన్ని హామీలు ఇచ్చినంత మాత్రాన చేస్తారా? ప్రజలు వాటిని నమ్ముతారా ? అంటూ ప్రశ్నించారు. మా ప్రభుత్వంలో ఎన్నికల తాయిలాలు ఉండవని, 2024, 2029 ఎన్నికలకైనా జగన్ లాగా చిత్తశుద్ధి ఉన్న నాయకుడు కావాలని ప్రజలు కోరుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# మండల రెవెన్యూ అధికారికి వినతి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** రాజయ్యపేట లో గల ఉప్పుటేరు లో మట్టి పూడిక తీయించి, నీరు నిల్వ ఉండేటట్లు చేసి, చేపలు పెంచి కునే అవకాశం కల్పించి మత్స్యకారులు ఉపాధి ని కాపాడాలని కోరుతూ ఈరోజు నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం లో కార్యాలయం సిబ్బంది సుదర్శన్, కన్నబాబు లకు మత్స్యకారులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, నాయకులు మామిడి నానాజీ, గోసల సోమేశ్వరరావు, చేపలు సోమేష్, బొంది నూకరాజు,వాసు పిల్లి నూకరాజు, పిక్కి కోటి,మైలపల్లిదార్రాజు,మైలపల్లిబాపూజీ తదితరులు పాల్గొన్నారు.


FLAT for SALE
MVP colony, 1250/ 1160 SFT
2Flats for sale, 2BHK, 2years old,
Floring granite, cupboards, modular kitchen,car parking,lift, generator available. South/North. facing, UDS 40, For details contact
KADAMBARI consultancy services.
PSR Prabhu,
9063801556, 8977901556 (wats up number)

STAR Health Insurance
Star Health and Allied Insurance Co. Ltd.
స్టార్ హెల్త్ అండ్ అల్లైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్.
మీకు ఆరోగ్య బీమా ఉందా..?
DO YOU HAVE A HEALTH CARD..?
If not, its Available Here
M.Chandra Mouli
Health Insurance Specialist
8977899939


# ఘనంగా ఎన్టీఆర్ పురస్కారాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సనరా-చందు ఆర్ట్స్ మూవీస్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం విశాఖ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో విశేషంగా సేవలు అందించిన పలువురు ప్రముఖులను ఎన్టీఆర్ పురస్కాలతో అతిథులు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక ప్రత్యేక ప్రతినిధి వీరభద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పురస్కార గ్రహీతలను అభినందించారు.

ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహించి పలువురిని సన్మానించడం ప్రశంసనీయమని అన్నారు. గౌరవ అతిథి ప్రజాప్రస్థానం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తోట ముకుంద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని చాలా బాగా నిర్వహించారని నిర్వాహకులను కొనియాడారు.

ఇటువంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని ఆయన అభిలాసించారు.

సీనియర్ పాత్రికేయులు మణిశర్మ, ఆడారి కొండలరావు, గొట్టివాడ దనేష్, నాటక గ్రంథాలయం వ్యవస్థాపక అధ్యక్షులు బాదంగీర్ సాయి, నాటక రంగ ప్రముఖులు దాలినాయుడు, బొబ్బాది అప్పారావు, పి.శివ ప్రసాద్, నవరస మూర్తి, వర్రే నాంచారయ్య, ఎన్టీఆర్ వీరాభిమాని పొందూరు అర్జున్, గాయకుడు గడసాపు శ్రీను, కరాటే క్రీడాకారిణిలు వెలగాడ జ్యోతి, కృష్ణప్రియ, సంగీత తో పాటు పలువురు ప్రముఖులకు ఈ పురస్కారాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో వి.జే.ఎఫ్. ఉపాధ్యక్షులు నాగరాజ్ పట్నాయక్, సనరా -చందు ఆర్ట్స్ మూవీస్ నిర్వాహకులు సనరా వంశీ, జి.చంద్రశేఖర్, సీనియర్ పాత్రికేయులు రామకృష్ణ మహాపాత్రో, నేమాని హేమ సుందర్ తదితరులు పాల్గొన్నారు.


INDIVIDUAL HOUSE FOR SALE AT MADURAWADA
SOUTH FACING House 6 years old.
255 sqyrds LRS PAID G+1 House with bike and car parking.
150 mtrs from HIGHWAY.
GROUND floor::
2bhk with attached bathrooms
1st floor::
3bhk with attached bathrooms.
NOTE* :: SOUTH WEST ROAD sole HIT kept Ganesh statue.
Cost:: LAKHS Negotiable...
Call:: 8688623665 for more details.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813

Looking for Builder/Developer.
10 Acres land available for sale Near Ghatkesar,
Only for out rate or Half Development half Out rate.
3.5 Cr Per Acre, Inside ORR, Conservative Zone,
Clear Title, Suitable for Villas, Suitable for Layout,
Further details contact me 8147212488

Wanted Independent House
Madhurawada, kommadi, pm palem line lo individual house or villa purchase cheyutaku kavalenu. 200 -250 sq yards lo kavalenu. Budget 2 to 2.5 cr. Compound wall undali Car parking kuda undali. Please confirm me if anybody knows.
7989422831, 9652694110
my contact numbers









WANTED
DISTRIBUTERS
Fitearly
A food supplement powder to drink with milk to regain Energy. Purely without sugar and Very Very Tasty.
IQ Up-HG
A food supplement for school and college going GIRLS to Improve Memory power, Growth, balance Harmones and keep ENERGYTIC.
IQ Up-HB
An interesting and tasty food supplement for school and college going boys to improve concentration on study, sports, memory, IQ, fitness and keeps always ENERGYTIC.
These Three products are manufactured by shri Akella Subrahmanya Sharma, M.D., Herbindo pvt.ltd. Hyderabad.
* Marketing and Business promotion Support is offered for Distributors.
Minimum Investment :
Rs. 25,000/- Only
Atractive profits and lagre Sales assured.
Contact : 9393949345
S.V.Rao, Visakhapatnam


# సామాజిక సంస్థ ఏక్ దానా ఫౌండేషన్ కూలర్ల వితరణ





న్యూఢిల్లీ: ఎండ వేడిమి నుంచి రోగులకు ఉపశమనం కలిగించేందుకు సామాజిక సంస్థ ఏక్ దానా ఫౌండేషన్ ఆరు జంబో కూలర్లను సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి విరాళంగా అందజేసింది. సీఆర్‌పీఎఫ్ క్యాంపుల్లో ఈ కూలర్‌లను ఏర్పాటు చేస్తామని అసోసియేషన్ ప్రెసిడెంట్ ధీరజ్ శర్మ, సెక్రటరీ గౌరీశంకర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఎయిమ్స్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంజీవ్ లల్వానీ, సీఆర్‌పీఎఫ్ 70వ బెటాలియన్ కమాండెంట్, అఖండ భారత్ హిందూ రాష్ట్ర నిర్మాణ సంఘ్ జాతీయ అధ్యక్షుడు వాసీ గ్యాలిక్, రాజీవ్ సిరోహా, కల్కాజీ మందిర్‌కు చెందిన మహంత్ సునీల్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.


శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు





Regd. No. 47/1974
అఖిల భారతీయ బ్రాహ్మణ కరివెన నిత్యాన్నదాన సత్రం, శ్రీశైలం.
నూతన భవన సముదాయ
ఆరంభ మహోత్సవం
శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకాచార్య కాంచీ కామకోటి పీఠాధీశులు
శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారు
మరియు
శ్రీశ్రీశ్రీ విశాఖ శారదా పీఠాధీశులు
శ్రీ స్వరూపానందేంద్ర మహా స్వామి వార్ల దివ్య ఆశీస్సులతో...
స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ శోభకృన్నామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ ఏకాదశీ
చిత్తా నక్షత్రయుక్త మిథున లగ్న ధనుశ్శుభ నవాంశమందు
(శ్రీశైల మహాక్షేత్రమునకు దేశాంతర సంస్కారము చేసి) అనగా సరియగు
తేది: 31.05.2023 ఉదయం 7.32 నిమిషములకు
దాతల సహకారముతో నూతనంగా నిర్మించిన
భవన సముదాయమునకు 'గృహ ప్రవేశము' ముహూర్తము
శుభ ప్రదము శోభన ప్రదము ధన ప్రదము.

ఆహ్వానించువారు
కార్యనిర్వాహక కమిటి
చైర్మన్. అడ్వైజరీ బోర్డు: హెచ్. శ్రీనివాస రావు
గౌరవ అధ్యక్షులు: కామరాజు నరేంద్ర
అధ్యక్షులు: డా॥ యన్.ఆర్. శ్రీనివాస్
సెక్రటరి: డా॥ యన్. వేణుగోపాల్
ట్రెజరర్: జి. హరిహర రావు
వైస్ ప్రెసిడెంట్స్: కె. మాధవరావు, సి.హెచ్. మారుతి ప్రసన్న
జాయింట్ సెక్రటరీస్: కె. చిదంబర రావు, కె. రామకృష్ణ
ఇ.సి. మెంబర్స్
కె.వి. ప్రదీప్
యస్.వి. రావు
డా॥ పి. రఘు
యం. సుబ్రమణ్యం
వై. నీలలోహిత శాస్త్రి
హెచ్.కె. మనోహర రావు
కె. శివశంకర శర్మ
కె.వి. సతీష్ వర్మ
పి. హరిహరనాథ శర్మ
టి.వి. రమణ
వై. సుబ్రమణ్య కుమార్
"సర్వే జనాస్సుఖినో భవంతు" "అన్నదాత - సుఖీభవ"


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.